30,3043

అందమునకు. నాణ్యతకు.
సింగార్ నగల నే! వాడండి!
కేటలాగు ఉచితం.
సింగార్ గోల్డు కవరింగ్ వర్క్స్ (రిజిస్టర్డు)
H.O. మచిలీపట్నం. (A.P.).

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. No. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 54, సంచిక 318

ఓం సం॥లూ ధన్వంతరిగారి సన్నిధి!
సర్వసంహారతైలం — జలమేహమునకేకాక బలహీనతనొందిన బాలురను రక్షించి, నూతన పుష్టిని కలిగించును. 1 డబ్బి 4.50
అజీర్ణము గడ్డనాయుక, మలబద్ధకము హరించి కాలుతేవకము ఉపశమింపకలిగించును 1 డబ్బి 1.75 — రోజాపుష్పతైలం
గంధకరసాయనం — ఉత్తమ సత్తితిన తయారుచేయబడినది. త్రిగుణమంగా పనిచేయునది. 1 డబ్బి 3.50
అన్నిటికి పోస్టేజి అదనము - పెద్ద కొటేషన్లకు ఉచితము. పథ్యాలు తోడుతో పంపబడును.
వి.కె.సి. అండుకో ఆయుర్వేద సమాజం పిందేపి :: నెల్లూరుజిల్లా.

విజయవాడ. మంగళవారం 20—2—1968 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు : 12 పైసలు

రైల్వే ప్రయాణీకుల ఛార్జీలు, సరకు రవాణా రేట్లు హెచ్చింపు

లోక్‌సభలో 68-69 బడ్జెట్ ప్రతిపాదన: టిక్కెట్లపై 5 నుంచి 25 పైసలవరకు సర్చార్జీ

పార్సెళ్లు, లగేజీలపై 10% సరకు రవాణాలపై 3% అదనంగా వసూలు: ప్లాట్‌ఫారం టికెట్ 20 పైసలు: సీజన్ టికెట్ రేట్లు కూడా హెచ్చింపు

లోటు 27 కోట్లు భర్తీకాగా 1 కోటి మిగులు: జనరల్ రెవిన్యూకు 152 కోట్లు: ప్రయాణ సౌకర్యాలకు 8 కోట్లు కేటాయింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:

1968-69 లో 27 కోట్ల రూపాయల లోటును భర్తీ చేయడంకోసం రైల్వే ప్రయాణీకుల ఛార్జీలను, సరకుల రవాణా రేట్లను పెంచుతూ కేంద్ర రైల్వేమంత్రి శ్రీ సి. ఎం. పూనాచా నేడు పార్లమెంటులో 1968-69 రైల్వే బడ్జెట్‌ను సమర్పించారు.

ప్రతి టిక్కెట్‌పైనా, ఆ టికెట్ విలువనుబట్టి అయిదు పైసలనుంచి 25 పైసలవరకు తాత్కాలికమైన సర్‌ఛార్జీని విధించాలని, ప్లాట్‌ఫారం టిక్కెట్ల ధరలను 20 పైసలకు పెంచాలని శ్రీ పూనాచా ప్రతిపాదించారు.

ఎయిర్ కండిషన్డ్ తరగతుల ఛార్జీలను 10 శాతం పెంచాలని. ఎయిర్ కండిషన్డ్ చైర్ బోగీల ఛార్జీని, రెండవ తరగతి ఛార్జీలతో సమంగా వసూలు చేయాలని ఆయన సూచించారు.

మూడు పడకల రెండు పడకల బోగీలలో మూడవ తరగతి స్లీపర్లకు ఒక రాత్రికి నాలుగు రూపాయల చొప్పున ఛార్జి చేయాలని ఆయన సిఫార్సు చేశారు.

అలాగే రెండవ తరగతి స్లీపరు చార్జీని ఒకరాత్రికి అయిదు రూపాయల నుంచి ఆర రూపాయలకు పెంచాలని ప్రతిపాదించారు.

సరకుల రవాణాపై ప్రస్తుతం వున్న అనుబంధ రేట్లను మూడు శాతం పెంచాలని ఆయన సూచించారు.

మూడవ తరగతి నెలవారీ సీజన్ టిక్కెట్ల ధరలలో 25 పైసలు, మొదటి తరగతి టిక్కెట్ల ధరలలో రూపాయి హెచ్చింపు జరగాలని శ్రీ పూనాచా పేర్కొన్నారు.

పొదుపును సాధించడానికి. దుబారాను అరికట్టడానికి, ఆదాయాన్ని పెంచడానికి సర్వ విధాలా కృషి చేసినా అంచనాపేసినా 27 కోట్ల లోటును నివారించడం సాధ్యపడలేదని శ్రీ పూనాచా చెప్పారు.

1967—68లో లోటు మొదట 1.80 కోట్లు వుండగలదని ఆశించామని అయితే యిప్పుడు 22.59 కోట్లు వుండగలదని అంచనా వేశామని ఆయన అన్నారు.

ప్రయాణీకుల చార్జీల హెచ్చింపువల్ల 10.57 కోట్ల అదనపు ఆదాయం, సరకుల రవాణారేట్లు హెచ్చింపువల్ల రూ 15 కోట్ల ఆదాయం రాగలదని కొంటున్నామన్నారు.

అయిదు రూపాయల వరకుగల టిక్కెట్లు పై అయిదు పైసలును పెంచారు. ఆపైన విలువగల టిక్కెట్లపై 10 పైసలు నుంచి 25 పైసలు వరకు పెంచారు. దీనివల్ల

(మిగతా 5 వ పేజీలో)

సరిహద్దున కట్టుదిట్టం

ప్రభుత్వ ఉన్నతాధికారి వెల్లడి

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 19: పాకిస్తాన్‌కు, గుజరాత్‌కు మధ్యగల సరిహద్దు వెంబడివున్నా భద్రతా ఏర్పాట్లు మరింత కట్టుదిట్టం చేయబడినవని, ప్రభుత్వ ఉన్నతాధికార వర్గానికి చెందిన వారొకరు ఇక్కడ చెప్పారు.

గుజరాత్‌కో అత్యంత ఉత్తరంగావున్న కచ్ జిల్లాకాక, ఒనస్కాంత జిల్లాకుగూడా పాకిస్తాన్‌తో సరిహద్దు ఉన్నది.

(యు. ఎన్. ఐ)

ప్రాంతీయ భాషల అభివృద్ధి ప్రభుత్వం ప్రథమ కర్తవ్యం

శాసన మండలిలో సభ్యులసూచన: కేంద్రం తోడ్పాటును కోరినట్టు మంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 19: ప్రాంతీయ భాషలను అభివృద్ధి చేయడం ప్రభుత్వం యొక్క ప్రథమ కర్తవ్యమని, తరువాత హిందీ, హిందీయేతర రాష్ట్రాల వారికి అనువైన రీతిలో రూపొందినపుడే జాతీయ భాషగా మారవచ్చునని హిందీ, ఇతర ప్రాంతీయ భాషలు కూడా జాతీయ భాషలుగా పరిగణించినపుడే హిందీ హిందీయేతర విభేదాలు పోయే అవకాశం వున్నదని నేషనల్ డెమొక్రాట్ నాయకుడు శ్రీ వి. పి. రాఘవాచారి నేడు సభానాయకుడు, పంచాయితీరాజ్ మంత్రి శ్రీ తోట రామస్వామి ప్రభుత్వసమక్షాన శాసన మండలిలో ప్రతిపాదించిన అధికార భాషా తీర్మానాన్ని బలపరుస్తూ చెప్పారు. ఉపాధ్యక్షులు శ్రీ మామిడి పూడి ఆనందం అధ్యక్షస్థానంలో వున్నారు. ప్రాంతీయ భాషల అభివృద్ధికి కేంద్రం సహాయపడవలసినదిగా రాష్ట్రప్రభుత్వం కోరుతున్నదని, త్రిభాషా సూత్రాన్ని హిందీ, హిందీయేతర రాష్ట్రాలు విధిగా అమలు పరచాలని మంత్రి రామస్వామి చెప్పారు.

శ్రీ రాఘవాచారి మాట్లాడుతూ హిందీ ఈనాడే జాతీయ భాష అయేటటువంటి స్థితిని సంపాదించుకోలేదని, సంస్కృతంకుండి, ఇతర ప్రాంతీయ భాషలనుండి కొన్ని పదాలను తీసుకొని జాతీయ భాషగా రూపొందినప్పుడే అది అనుసంధాన భాష అయే యోగ్యత సంపాదించుకోగలదని అన్నారు. నిజానికి హిందీ తరువాత తెలుగు అనుసంధాన భాషగా అయే యోగ్యత కలిగివున్నా, దేశ శ్రేయస్సుకు

(మిగతా 7 వ కాలంలో)

ఛార్జీల పెంపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: 68-69 రైల్వే బడ్జెట్‌లో ప్రయాణ ఛార్జీలు, సరుకు రవాణా రేట్ల పెంపుదల ఇలా ఉంటుంది:—

(1) ఎయిర్ కండిషన్ తరగతి ఛార్జీలు 10 శాతం హెచ్చింపు.

(2) టీక్స్ ఎక్స్‌ప్రెస్‌లో ఎయిర్ కండిషన్డ్ పెట్టెలలో ప్రయాణ ఛార్జీలు 2వ తరగతి ఛార్జీల స్థాయికి హెచ్చింపు.

(3) 3వ తరగతిలో 'రెండంచెల, మూడంచెల స్లీపర్ కోచులో—దూరంతో నమిత్తం లేకుండా ఛార్జీ రు. 4.

(4) 2వ తరగతి స్లీపర్ కోచులో ఛార్జీ రు 5 నుంచి రు 6కు పెంపు.

(5) పార్సెళ్లు, లగేజీలపై (పాలు కూరగాయలు మినహా) సర్చార్జీ 10 శాతం హెచ్చింపు.

(6) రు 5ల లోపు టిక్కెట్లపై తాత్కాలిక సర్చార్జీ 5 పైసలు. రు. 5 నుంచి రు 15 యిప్పటి టిక్కెట్లపై సర్చార్జి 10 పైసలు. రు.15కు పైబడిన టిక్కెట్లపై 25 పైసలు.

(7) మూడవ తరగతి నెలవారి సీజన్ టిక్కెట్ వెలలో 25 పైసలు, మొదటి తరగతి సీజన్ టికెట్‌ల వెలలో రు. 1 పెంపు.

(8) ప్లాట్‌ఫారం టిక్కెట్ ధర కనీస ఛార్జీలో నమంగా 20 పైసలు.

(9) సరుకు రవాణాలపై 3 శాతం సర్చార్జీ.

వివాదగ్రస్తమైనకచ్ బడవలో 90 శాతం భారత్‌దే



కచ్‌లో ప్రవేశానికి పాక్ సన్నాహం

లోక్‌సభలో సభ్యుల ఆందోళన: కచ్ విషయమై నేడే ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:

కచ్ వివాదంపై అంతర్జాతీయ ట్రిబ్యునల్ యిచ్చిన తీర్పు వలన తమకు సంక్రమించిన భూభాగంలోకి సైన్యాలను తరలించడానికి పాకిస్తాన్ సంసిద్ధంగా వున్నదన్న వదంతులపై లోక్‌సభలో సభ్యులు నేడు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

పాకిస్తాన్ ఏ ప్రాంతాన్నీ ఆక్రమించుకోవటానికి అవకాశం ఇవ్వబోమనీ, బలవంతంగా ఆక్రమించుకోడానికి అవకాశం ఇవ్వనని పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ రామ్ సుభాగ్‌సింగ్ ఇచ్చిన హామీ సభ్యులను సంతృప్తి పరచలేదు. ప్రధానికాని, రక్షణమంత్రికాని స్పష్టమైన హామీని ఇవ్వాలని వారు పట్టుబట్టారు.

అయితే ప్రధానిగాని, రక్షణమంత్రిగాని ఇట్టి హామీని ఇవ్వటానికి జెనీవానుండి తీర్పుపై అధికారయుతమైన నివేదికకై వేచి ఉండాలని డా. రామ్‌సుభాగ్‌సింగ్ అన్నారు.

రేపు తాము సభలో ఒక ప్రకటన చేయగలమని ఆ తరువాత సభవారికి ప్రధాని శ్రీమతి గాంధి ఒక వర్తమానం పంపారు.

అంతర్జాతీయ ట్రిబ్యునల్ తీర్పు: పాకిస్తాన్‌కు 350 మైళ్లు దత్తం

జెనీవా, ఫిబ్రవరి 19.

భారత్ పాకిస్తాన్‌లు వివాదపడిన కచ్ బాడవలోని 90 శాతం భూభాగం భారత్‌కు చెందినదే నని అంతర్జాతీయ ట్రిబ్యునల్ నేడు తీర్పు యిచ్చింది. ముగ్గురు సభ్యులుగల ఈ ట్రిబ్యునల్‌లో యిద్దరు న్యాయమూర్తులు ఈ నిర్ణయానికి అనుకూలంగా ఓటు చేశారు. భారత్ నామినేట్ చేసిన న్యాయమూర్తి తీర్పును వ్యతిరేకించారు. భారత్ దికానిదిగా పేర్కొన్న మిగతా 10శాతం విస్తీర్ణం 350 చ॥మైళ్ళుఉంటుంది.

ట్రిబ్యునల్ అధ్యక్షుడు లూనాక్‌లాగర్ బంధించిన వాదాలు ఈ పరిస్థితిని మార్చలేవని ఆయన అన్నారు.

ఈ నిర్ణయం సాధ్యమైనంత త్వరగా అమలు కాగలదన్న ఆశాభావాన్ని ఆయన ప్రకటించారు.

ట్రిబ్యునల్ నిర్ణయం తిరుగులేనిదిగా, ఉభయులకూ శిరోధార్యంగా ఉండగలదని ఉభయ పక్షాలు అంగీకరించిన విషయం ఆయన గుర్తుకు తెచ్చారు.

ఈ నిర్ణయం అమలులో సాధించబడిన పురోగతిని నాలుగు వారాల కొకసారి ఉభయ పక్షాలు ట్రిబ్యునల్‌కు నివేదిస్తూ ఉంటాయని ఆయన తెలిపారు.

ట్రిబ్యునల్‌కు భారత్ నామినేట్ చేసిన న్యాయమూర్తి అలెన్‌బెర్గ్ (యుగోస్లావియ) తీర్పుపట్ల భిన్నాభిప్రాయాన్ని ప్రకటించారు.

న్యాయమూర్తి లాగార్‌గ్రన్ నేడిక్కడ బహిరంగ సమావేశంలో ఈ నిర్ణయం ప్రకటిస్తూ, భారత్ పాకిస్తాన్‌లు వివాదపడి, 1965లో పోరుసలిపిన కచ్‌బాడవలో 90 శాతం భూభాగం భారత్‌దేనని నివేదించారు.

మిగతా భూభాగంలో "తీవ్రమైన సింధ్ (పాకిస్తాని)సంచలనం వున్నదని, కచ్ (భారత్) వైపునుంచి అది కానరావడంలేదని" ఆయన చెప్పారు.

8400 చదరపు మైళ్ల విస్తీర్ణం కలిగి తరచుగా భూకంపాలకు లోనయ్యే కచ్ బాడవ ప్రాంతం, పశ్చిమ పాకిస్తాన్‌కు, గుజరాత్‌లోని కచ్ జిల్లాకు నడుమ ఉన్నది.

ఈ బాడవా అంతా తనదేనని భారత్ వాదించగా 3500 చదరపు మైళ్ల భూభాగం తనదని పాకిస్తాన్ వాదించింది.

మూడు సంవత్సరాల క్రిందట ఈ భూభాగం కొరకు ఉభయ దేశాల మధ్య పోరు జరిగింది. 1965 జూన్‌లో పోరు విరమించబడింది. ఈ వివాదాన్ని అంతర్జాతీయ ట్రిబ్యునల్‌కు నివేదించడానికి అప్పుడు ఉభయ దేశాలు అంగీకరించాయి.

స్వాతంత్ర్యం వచ్చిన నాటు ఉభయ దేశాలకు గల నిజమైన సార్వభౌమ్య అధికార పరిమితి ప్రాతిపదికగా ట్రిబ్యునల్ యీ నిర్ణయం చేసిందని న్యాయమూర్తి లాగర్‌గ్రన్ చెప్పారు. స్వాతంత్ర్యానంతర కాలానికి సంబంధించినంతవరకు మద్రాసువారు తమిళమును అనుసంధాన భాష చేయమన్నటు, తెలుగు వారు తెలుగు భాష విషయంలో కోరలేదని, హిందీవాదులు హిందీయేతర రాష్ట్రాలలో హిందీ ప్రచారాన్ని మానివేసి వారి రాష్ట్రాలలో దక్షిణాది భాషల ప్రచారానికి పూనుకొంటే హిందీ,హిందీయేతర నిబేదాలు పోరాయని హెచ్చరించారు.

నేడు ప్రశ్నోత్తరాల అనంతరం శాసన మండలి ఈ తీర్మానంపై చర్చ చేసింది. రేపు ముఖ్యమంత్రి చర్చకు సమాధానమిస్తారు.

(2 వ కాలం తరువాయి)

శాంతి దళం చర్యలు

శాసనసభలో సభ్యుల ఆందోళన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 19: ఆంధ్రప్రదేశ్‌లో శాంతిదళం చర్యలను రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధగా గమనిస్తున్నదనినేడు శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో శాంతిదళం కార్యకలాపాల గురించి నేడు శాసనసభలో కాంగ్రెసు సభ్యులు ప్రతిపక్ష సభ్యులు ఆందోళన చేపట్టుతూ శాంతిదళం సభ్యుల ప్రస్తుత కాలపరిమితి ముగియగానే యికపై అట్టి వారినెవరినీ రానివ్వమని లోగడ యిచ్చిన హామీని ముఖ్యమంత్రికి గుర్తుకు తెచ్చారు. శాంతిదళం సభ్యులు కొందరు గూడచారిచర్యలు కొనసాగిస్తున్నట్లు సభ్యులు ఆరోపించారు.

గ్రామీణులకు శాంతి దళం సభ్యులు అప్పులు కూడా యిస్తున్నట్లు కాంగ్రెసు సభ్యుడు శ్రీ పి. గోవర్ధనరెడ్డి అన్నారు.

ఇకపై శాంతిదళం సభ్యులను ఆంధ్రప్రదేశ్‌కు పంపవలదని తాము కేంద్రానికి లేఖ వ్రాసినట్లు ముఖ్యమంత్రి అన్నారు. అయితేయిదివరకే చేసుకున్న ఒప్పందంవలన వ్యవసాయకరంగా వున్న శాంతిదళం సభ్యులను రాష్ట్రంలో పని చేయటానికి అనుమతి యిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు.

శాంతిదళం సభ్యులు అమెరికా గూడచారి దళం తరపున పనిచేస్తున్నట్లు ప్రభుత్వానికి సమాచారం అందినదా అని శ్రీ సి. వి. కె.

(మిగతా 2 వ పేజీలో)

శ్రీకాకుళం, గిరిజనప్రాంతాలకు ఒరిస్సానుంచి ఆయుధాలు

'బలాన్ని బలంతో' ఎదుర్కొనడానికి మార్క్సిస్టు కమ్యూనిస్టుల పన్నాగం

స్వకీయ విలేఖరి విశాఖపట్నం, ఫిబ్రవరి 19:

ఒరిస్సానుంచి భద్రగిరి గిరిజన ప్రాంతానికి మారణాయుధాలు దొంగతనంగా సప్లయి అవుతున్నాయి. ఒరిస్సానుంచి దొంగతనంగావస్తున్న మార్క్సిస్టు కమ్యూనిస్టులు శ్రీకాకుళం జిల్లాలో "బలాన్ని బలంతో నే ఎదిరించడానికి" కురుపాం, పాలకొండ, పాతపట్నాల ఏజెన్సీ ప్రాంతాలలోకి తుపాకులు మొదలైన ఆయుధాలను దొంగతనంగా చేరవేస్తున్నారు.

ఇద్దరు సీనియర్ అధికారులు పై విషయాలను "ఆంధ్ర పత్రిక" విలేఖరికి వెల్లడి చేశారు.

శ్రీకాకుళం జిల్లా లోని గిరిజన ప్రాంతాలలో పరిస్థితిని స్వయంగా పరిశీలించడంకోసం ఈ ఇద్దరు అధికారులు యిటీవల ఆ ప్రాంతాలలో పర్యటించి వచ్చారు.

జనవైపున గుమ్మలూరు గుండా, మరొకవైపు పాతపట్నం గుండా మార్క్సిస్టు కమ్యూనిస్టులు ఒరిస్సా నుంచి మార్క్సిస్టు కమ్యూనిస్టు కార్యకర్తలను చేరవేస్తున్నారు.

శ్రీకాకుళం జిల్లా గిరిజన ప్రాంతానికి ప్రత్యేక సాయుధ పోలీసుదళాన్ని పంపి, మరి రెండు పోలీసు కేంద్రాలను తెరిచిన ఫలితంగా అక్రమ ప్రవేశం ప్రారంభమైనదని చెబుతున్నారు.

చాలాకాలంగా భూస్వాములకు, రైతులకు మధ్య వ్యవసాయ సంబంధమైన తగాదాలు మూలంగా ఉత్పన్నమైన పరిస్థితిలోని ప్రత్యేకతను గురించి ఇంతకు మునుపు రాష్ట్రప్రభుత్వానికి గాని, కేంద్రప్రభుత్వానికిగాని వివరించడం జరుగలేదు.

యిప్పుడు పోలీసు డిప్యూటి ఇన్‌స్పెక్టరు జనరల్, శ్రీకాకుళం జిల్లా కొత్త కలెక్టర్‌లు పరిస్థితిలోని ప్రమాదాన్ని గురించి క్షుణ్ణంగా

(మిగతా 5 వ పేజీలో)

అభం శుభం ఎరుగని ఆడపిల్లల జీవితాలను అమాంతం కబళింప జూచే, గోముఖ వ్యాఘ్రాలకు ఎలాబుద్ధి చెప్పాలో తెలుసు కోవాలంటే.....
కౌముది వారి మహోజ్జ్వలదృశ్యకావ్యం
భార్య
చిత్రం చూడండి.

సర్వసుందరం చిత్రాన్ని మరపించు గొప్ప హాస్యభరిత చిత్రం! నాగేష్ నటించిన
యన్.యస్.పాలడక్షన్స్
అనుభవించు రాజా అనుభవించు!
వినోదాన్ని గ్యారంటీ చెయ్యగల తెలుగు చిత్రం!
విజయవాడ: ఈశ్వర్ మహల్లో మరియు ఆంధ్రప్రదేశ్ అన్నిముఖ్యకేంద్రాల్లో ఫిబ్రవరి 24 విడుదల!

ఈయన శ్రీరంగనీతుల శివరామయ్య గారు చెప్పేనన్న శ్రీరంగనీతులు
అంతే-గోవిందా-గోవిందా.
చూడండి!
మంజులావారి
నిలువుదోపిడి

ట్రాన్సిస్టర్

తేలికగా మోసికి వాయిదాల పద్ధతిపై, మా ప్రఖ్యాత మిని '68 ఫిర్యాదులు, 3 బ్యాండ్ ట్రాన్సిస్టర్‌కు అత్యల్ప ధరలు, బాగా డబ్బు గడించండి. మా ఉచిత సరఫరాలు, ఇన్‌స్టాల్‌మెంట్ల మీద పాండం ట్రాన్సిస్టర్‌కు నేడే వ్రాయండి. J. L. Sabsons & Co., (AP I), P. B. 1288, Delhi-6.

ఘడి గడియారం
రు. 6 లకు మాత్రమే

5 జ్యూయల్స్‌లతో గడియారం, 5 యేండ్ల గ్యారంటీతో రు.6/— లకే మా వెంబర్ పద్ధతి స్కీము ద్వారా పొందండి. పోస్టేజీలు. 1-15 అయిదు. మా మినిమాక్స్ వెంట్ వ్యాపారాభివృద్ధికై యీ స్కీము ప్రవేశపెట్టబడింది. ఇందులో లేనిదారి డబ్బు వాపసు చేయబడును. SWISS WATCH TRADING Co., P.B. 87 (A.P.) Jullundur City.

మీ నెల్లూరు డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ మార్కెటింగ్‌సొసైటీ లిమిటెడ్ నెల్లూరు 2.

పెండరు నోటీసు

మద్రాసు పోర్టునుండి నెల్లూరు జిల్లా కోనిశంగారయకొండ, కావలి, కొడవలూరు, నెల్లూరు, నూడూరు, నాయుడుపేట, కూళ్లూరుపేట, వెంకటగిరిలలోనిస్టాకిస్టులకు డిపోకు తేది 10—3—68 నుండి 9—3—69 తేది వరకు రోడ్డు ద్వారా పసాయనిక యెరువులు (ట్రాన్సపోర్టు చేయు టకు టన్ను 1కి, కిలో మీటరు 1కి చార్జి కేయబడు రేటును తెలుపుతూ పెండర్లు కోరడమైనది. పెండర్లు, అంగీకరించుటకు ఆఖరుతేది 29—2—1968 పెండరు కార్డు రూ. 1000/—లు ఎర్నెస్టు మనీ డిపాజిట్టు (Earnest Money Deposit) 29—2—68 తేది సాయంత్రము 5 గంటలోగా సొసైటీ ఆఫీసులో చెల్లించవలెను. అట్లు డిపాజిట్టు చెల్లించక దాఖలు చేయబడిన పెండర్లు పరిశీలించబడవు.

అంగీకరింపబడిన పెండరు నమోదు పెండరు దారునకు తెలియ జేయబడును. అట్లు తెలియజేసిన పిమ్మట మూడు దినములలోపల అంగీకరింపబడిన పెండరుదారు సొసైటీలో రూ. 10000/— లు పదివేల రూపాయలు సెక్యూరిటీ డిపాజిట్టు చెల్లించ వలయును. అట్లు సెక్యూరిటీ డిపాజిట్టు చెల్లించనియెడల ఆ పెండరుదారు తన పర్మిట్టు మనీ డిపాజిట్టునుపూర్తిగాకోల్పోవును. పెండర్లు ఏవీ అంగీకరించుటకు గాని కారణము చెప్పనవసరము లేకుండా (ప్రోసీడ్యూటుకుగాని సొసైటీ ప్రసిడెంటు పొక్కు కొనియున్నారు.

(సం) జి. రామచంద్రరావు బి.ఎ
నెల్లూరు 17-2-1968 } డిప్యూటీ రిజిస్ట్రారు/ బిజినెస్ మేనేజరు.

ది పాలకొల్లు కో-ఆపరేటివ్ అగ్రికల్చర్ అండ్ ఇండస్ట్రియల్ సొసైటీ లిమిటెడ్
(సంచార ఫ్యాక్టరీ)
పాలకొల్లు, ప. గో. జిల్లా
నోటీసు

సొసైటీకి కావలసిన మెటల్సు, యిటుకలు, గోదాము యినుక, కలప, ఫర్నిచరు మొదలగునవి సప్లయి చేయుటకు "ఏ"క్లాసు కంట్రాక్టర్లుగా నమోదు చేయించుకొనగోరువారు వారు పది రూపాయలు ధరావతు చెల్లించి, తహసీలుదారు హోదాకు తక్కువకాని రెవెన్యూ అధికారిచే జారీ చేయబడిన రూ. 10,000— తక్కువగాని స్థిరాస్తి కలిగి యున్నట్లు సార్టిఫికేట్టును జతపర్చుచు దరఖాస్తు చేయవచ్చును.

సొసైటీకి కావలసిన లేబరు కంట్రాక్టు పనులు చేయుటకు 'బి' క్లాసు కంట్రాక్టర్లుగా నమోదు చేయించుకొనగోరువారు అయిదు రూపాయలు ధరావతు చెల్లించి, రెండువేల రూపాయలకు పైబడిన స్థిరాస్తికలిగియున్నట్లు గ్రామాధికారులచే జారీ చేయబడిన సర్టిఫికేట్టును జతపర్చుచు ధరఖాస్తు చేయవచ్చును ధరావతు ఎట్టి పరిస్థితులలో నూ వాపసు యివ్వబడదు.

(సం.) కె. ఓబయ్య, IAS.
మేనేజింగుడైరెక్టరు.

తిరుమల - తిరుపతి దేవస్థానములు, తిరుపతి

పెండరు నోటీసు

R. O. C No. Adv. 12/SE/68 తేది 13—2—68

ఈ క్రింద వివరించిన పనులకు తిరుమల, తిరుపతి దేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారిచే సీలువేసిన పెండర్లు రిజిస్టర్డు కంట్రాక్టర్ల వద్దనుండి కోరబడుచున్నవి. ఈ పెండర్లను సూపరింటెండింగ్ ఇంజనీర్, తిరుమల, తిరుపతి దేవస్థానములు, తిరుపతి వారికి తేదీ 6—3—1968 సా: 3—00గం:కు లేక అంతకు ముందుగా చేరునట్లు పంపవలెను. పెండర్లు అందుకొనుటకు నిర్ణయింపబడిన ఆఖరు తేదీకి ముందుగా ఆంధ్రాబ్యాంకు లిమిటెడ్ లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యందు పెండరు ఖరీదు చెల్లించబడునటు వలెనా దాఖలుపరచి, పెండరుదాక్యుమెంట్లు, సూపరింటెండింగు ఇంజనీరు తిరుమల,తిరుపతి దేవస్థానములు, తిరుపతివారినుండిఫీసు పనిచేయు యే దినమునందైనను పొందవచ్చును. పెండరు అంగీకరించు అధికారి ఏ పెండరునుగాని లేక అన్ని పెండర్లనుగాని యే కారణము తెలుపకయే నిరాకరించు అధికారము కలిగి యున్నారు.

వరుస నెం.	పనిపేరు	పని విలువ	ధరావత్తు సొమ్ము	పనిపూర్తి చేయవలసిన కాలము	పెండరు డాకుమెంటు వెల
1.	2.	3.	4..	5.	6
		రు.	రు.		రు.
1.	T.R. నెం. 233 తిరుపతి డి.పి.డబ్ల్యు స్టోర్సు నందు స్టాకు చేయుటకై 12mm డయా మీటర్ ఉక్కు రవుండ్సు సప్లయి చేయుటకు.	1,50,000	3,750	1 నెల	5/—
2.	T.R.నెం. 234 తిరుపతి డి.పి. డబ్ల్యు. స్టోర్సుకు ఉక్కు ట్యూబులో స్ట్రక్చర్సు సప్లయి చేయుట.	2,40,000	6,000	2 నెలలు	5/—
3.	T.R. నెం. 235 తిరుపతి డి.పి. డబ్ల్యు. స్టోర్సునకు పి.సి.షీట్సు సప్లయి చేయుట.	63,000	1,600	1 నెల	5/—
4	T.R. నెం.236 తిరుపతి డి. పి. డబ్ల్యు. స్టోర్సుకు పి. సి. పైపులు సప్లయి చేయుట.	23,000	600	1 నెల	5/—
5.	T.R. నెం.237 తిరుపతి డి. పి. డబ్ల్యు. స్టోర్సుకు సీలింగ్ సంకాలు సప్లయి చేయుట.	99,000	2,500	1 నెల	5/—
6.	T.R. నెం.238 తిరుపతి డి. పి. డబ్ల్యు. స్టోర్సుకు 8/10 టబ్బులు డీసెల్ రోడ్ రోలర్ సప్లయి చేయుట.	73,000	1,850	1 నెల	5/—
7.	T.R. నెం.239 తిరుపతి డి.పి. డబ్ల్యు. స్టోర్సుకు సి. ఐ. సాయిల్ పైపులు మరియు స్పెషల్స్ సప్లయి చేయుట.	47,000	1,200	1 నెల	5/—

టి.టి.డి. తిరుపతి, 14—2—68. } (సం.) టి. శ్రీనివాస ముదలి, ఫర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి

అమ్మబడును

పొడ్డుచిర్ నంబర్ చిరిత్ర ట్రాక్టర్లు మీకు కావలసిన ఇతర వ్యవసాయ పరికరములతోసహా అమ్మబడును. వివరములకు : నూనెపల్లి నాగు మంతరావు, ట్రాక్టర్సు సెంటర్, పాత బస్టాండ్ పక్క, ఏలూరు AP (W.G.D)

ట్రాన్సిస్టర్లు

రు. 20/— లకే ట్రాన్సిస్టర్ కోఆపరేటివ్ పద్ధతిపై రు. 20/—లకే, ఆల్ వర్ల్డ్ 3 బ్యాండ్, ట్రాన్సిస్టర్ సరసమైన రేటులు సంపాదించు. మొత్తంగా ఇండియాలో నేడే వ్రాయండి. Ceylon Traders, (AP 72) Post Box 1257, Delhi-6.

వారందా చెల్లింపు పద్ధతిన ట్రాన్సిస్టర్లు ప్రతిపట్టణ, సిరలలో స్వంత పూచీపై ప్రఖ్యాత కొత్త మోడల్ "సెనసర్" పోర్టబుల్ 3 బ్యాండ్, ఆల్‌వర్ల్డ్ ట్రాన్సిస్టర్ సెట్ రు. 30/— చెల్లించి పొందండి.



Jagson Agencies (APM) P. B. 1212, Delhi—6.

గవర్నర్ ప్రసంగం బహిష్కరణ
ప్రతిపక్షం చర్య

బెంగుళూరు, ఫిబ్రవరి 19: మైసూరు ఉభయ శాసన సభల సంయుక్త సమావేశంలో గవర్నర్ ప్రసంగాన్ని ప్రతిపక్ష సభ్యులు యీవస్త్రంది బహిష్కరించారు.

గవర్నర్ ప్రసంగం చదవడం ప్రారంభించగానే ప్రతిపక్ష సభ్యులలంతా సభ నుంచి నిష్క్రమించారు.

కోవెకుంట్ల లాలూకా బోడెమ్మనూరు గ్రామములో ఎఱ్ఱగడ్డాభివృద్ధి కీలక ఉపకేంద్రమునకు యీ నెం 5 న ఆంధ్రప్రదేశ్ శాసనసభాధ్యక్షులు శ్రీ బి. వి. సుబ్బారెడ్డిగారు ప్రారంభోత్సవము చేశారు. ఆళ్లగడ్డ శాసనసభ్యులు శ్రీ జి. తిమ్మారెడ్డిగారు ఉపకేంద్ర భవనమునకు శంకుస్థాపన చేశారు.

బిర్లా సంస్థలపై దర్యాప్తు సమస్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: బిర్లా పరిశ్రమలపై పత్రికా ఆరోపణలను విచారించడానికి గాను ఒక యంత్రాంగాన్ని నెలకొల్పే విషయాన్ని కేంద్ర మంత్రివర్గం 'పరిశీలిస్తున్న'దని, పారిశ్రామికాభివృద్ధి శాఖామంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహమ్మద్ నేడు రాజ్యసభలో చెప్పారు.

'ఇతర వ్యాపారులలో' పెట్టుబడిపెట్టిన అర్థాన్ని ప్రభుత్వం ఈ విషయంలో ఒక నిర్ణయం చేయగలదని ఆయన అన్నారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ చంద్రశేఖర్ సమర్పించిన ప్రశ్నకు సమాధానం చెప్తూ తాము కొత్త లోజాలలో పెట్టుబడులు పెట్టిన గలరని ఆయన పేర్కొనగలరు.

ఈ ఆరోపణలపై దర్యాప్తును సంస్థాన్ని నియమించడంలో జాప్యం ఎందుకు జరుగుతున్నదని శ్రీ మోహన్ ధారియా (స్వతంత్ర) లు ప్రశ్నించారు.

మంత్రి ప్రొఫెసర్ సమాధానం సభకు తెలిపు

శ్రీ అహ్మద్ సమాధానమిస్తూ లాంటి ప్రశ్న వేయడం 'న్యాయం' కాదన్నారు.

ప్రత్యేక వేతనాలలో కోతవేసిన 3.59 లక్షల ఆదా
శాసనసభలో ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 19: ప్రభుత్వంలో ఖర్చు తగ్గించే దృష్టితో సీనియర్ అధికారులు నాన్‌గెజిటెడ్ అధికారుల ప్రత్యేక వేతనాలలో విధించిన కోత ద్వారా 3.59 లక్షలు ఆదా చేసినట్లు నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి తెలిపారు.

ప్రత్యేక వేతనాలలో విధించిన కోతను గురించి శ్రీ పి. ఎ. సత్యనారాయణరాజు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి తెలిపారు. నెలకు 100 రూపాయలు లంతకు తక్కువగా ప్రత్యేక వేతనం యివ్వబడుతున్న వారి పై 15 శాతం కోతను, నెలకు 100 రూపాయలు లంతకు మించి ప్రత్యేక వేతనం యివ్వబడుతున్న వారిపై 25 శాతం కోతను విధించినట్లు ముఖ్యమంత్రి వివరించారు. అయితే 210 రూపాయల మేరకు జీతం తెచ్చుకొంటున్న తక్కువ ఆదాయతారిపై యీ కోత విధింపు జరగడం లేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

శ్రీమతి ఈశ్వరీబాయ్ అడిగిన ఒక ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ హైదరాబాద్‌లో డాక్యుమెంట్సు ఎక్సామినర్ ప్రాంతీయ కార్యాలయం నెలకొల్పాలని కేంద్రం భావిస్తున్నట్లుగా కనబడుతున్నదని చెప్పారు.

నగర పోలీసు శాఖలో 39 మంది మహిళలు

మరొక ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ హైదరాబాద్ నగర పోలీసు శాఖలో 39 మంది మహిళలు వున్నట్లు తెలిపారు.

యోగ్యత కల వ్యక్తులకు వ్యవసాయం చేసుకోవటానికై అడవులలో పనికి రాకుండా వున్న భూములను యివ్వటం జరుగుతుందని ఆటవీశాఖ మంత్రి శ్రీ ఎస్. చెంచురామా నాయుడు పేర్కొన్నారు.

ఆంధ్ర పాఠశాలల్లో పరీక్షల వాయిదా

ఆంధ్ర పాఠశాలల్లో పరీక్షలను వాయిదా వేసే విషయమై తాము విద్యాశాఖ డైరెక్టరుతో చర్చిస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. ఈ సమస్యను తాము ఆంధ్ర విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షునితో చర్చించబోతున్నట్లు కూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

విద్యార్థులు హిందీ వ్యతిరేక ఆందోళనలలో పాలు పంచుకోవడం కోల్పోయ్యారని కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ సి. హెచ్. రామేశ్వరరావు అన్నారు.

శ్రీ శ్యాంగేర శంకరాచార్య కామకోటి పీఠాధిపతి శ్రీ శంకరాచార్య స్వామివారికు రుసుము మినహాయింపును ప్రభుత్వం మంజూరు చేసినట్లు, ముఖ్యమంత్రి తెలిపారు.

ఇట్టి సత్కార్యాన్ని పుష్పగిరి అధ్యక్షులు కూడా యివ్వగలరా అని శ్రీ వావిలాల సేషన్ ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ లూ విషయం పరిశీలిస్తు జరుగుతుందని అన్నారు.

శ్రీ రాజమల్లు వేసిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ నిజాం నవాబును, జనిగారపల్లి నవాబును కూడా యీ విధంగా వారాలు బంధ్ చట్టం క్రింద రుసుము మినహాయింపు చేసినట్లు అన్నారు అధికార మిచ్చింది.

సుబ్రహ్మణ్యంచే సభా హక్కుల ఉల్లంఘన
మద్రాసు స్పీకర్ తీర్పు

మద్రాసు, ఫిబ్రవరి 19: భాషా సమస్య పై యిటీలల మద్రాసు శాసన సభ చేసిన తీర్మానం "రాజకీయమైన పెద్దనోరు"గా పేర్కొంటూ, తమిళనాడుకాంగ్రెస్ అధ్యక్షుడు సి. సుబ్రహ్మణ్యం వ్యాసభా హక్కులకు భంగంకలిగిస్తున్నదని, శాసనసభాపతి శ్రీ ఆదిత్యన్ నేడు తీర్పు యిచ్చారు.

ఈ సమస్యను సభా హక్కుల సంఘానికి నివేదించమని శాసన సభలోనే నిర్ణయం చేయాలని ఒక డి.ఎం.కె. సభ్యుడు ప్రతిపాదించిన తీర్మానాన్ని సభ ఆమోదించింది.

శ్రీ సుబ్రహ్మణ్యంకు, ఆయన వ్యాఖ్యలను "హిందూ" పత్రికకు సంజాయిషీ నోటీసులు పంపవానికి సభాపతికి సభ అధికార మిచ్చింది.

డా॥ కె. విష్ణువరనరావు ఆయుర్వేద సేవ
షష్టిపూర్తి ఉత్సవ సభలో పలువురి ప్రశంస

విజయవాడ, ఫిబ్రవరి 17—'ఆయుర్వేద వైద్య విద్యాన్' పరీక్షలు ప్రవేశపెట్టి గ్రామీణ వైద్యులను ప్రసాదించిన డాక్టర్ కంభంపెట్టు విష్ణువర్ధనరావు ఆయుర్వేద వైద్యవికాసానికి పరిచారికి ఎనలేని సేవ చేశారని శ్రీనాడు శ్రీరామమోహన్ (గంధాలయ భవనంలో జరిగినషష్టి పూర్తి ఉత్సవ సభలో పలువురు ప్రశంసించారు.

డాక్టర్ విష్ణువర్ధనరావు ఈరోజు ఆయుర్వేద ధన్వంతరి పూజచేసి వేదోక్తంగా షష్టిపూర్తి క్రమంనిర్వహించుకున్నారు. సాయంకాలం 'ఇండియన్ మెడిసన్' అవుస్‌నుండి వారిని మేళతాళములతో పూరేగింపుగా శ్రీరామ మోహన (గంధాలయ భవనానికి తీసుకొని వచ్చారు.

అక్కడ జరిగిన సభకు శ్రీ పి. రామచంద్రరావు అధ్యక్షత వహించారు. డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు (ఎం.ఎల్.ఎ) ప్రారంభోత్సవం చేశారు. శ్రీ డి. రాధాకృష్ణమూర్తి స్వాగతం పలికి అప్పన సంఘం తరఫున సూతన వస్త్రాలు, సన్మానపత్రం సమర్పించారు. శ్రీ రామమోహన్ (గంధాలయ కమిటీ తరఫున శ్రీ ఎస్. నీలగిరిశాస్త్రి సూతన వస్త్రాలు బహూకరించారు. అనేక మంది పుష్పమాలలు సూతన వస్త్రాలు, పండిత శాలువలు బహూకరించారు.

శ్రీయుతులు జె. భాస్కరరావు, ఎ. సత్యనారాయణమూర్తిగారలు పంచరత్నాలుసమర్పించారు. అనంతరం శ్రీయుతులు పారుపూడి విశ్వేశ్వరరావు ఆయుర్వేద వైద్య పరిశోధన కేంద్ర సభ్యులు డాక్టర్ ఎ. సత్యనారాయణ డాక్టర్ ఎస్. సుబ్రహ్మణ్యశాస్త్రి, పుల్లా వంతులగౌరయ్యపంతులు, సేతి లక్ష్మీనారాయణ భాగవతార్, డి. ఎస్. నారాయణ, నేదునూరి కృష్ణమూర్తి (సంగీత కళాశాల ప్రిన్సిపాల్) ప్రసంగించారు. శ్రీ ఎస్. వెంకటేశ్వర్లు సందేశాలు చదివి వినిపించారు.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు ప్రసంగిస్తూ డాక్టర్ కంభంపెట్టు విష్ణువర్ధనరావు షష్టిపూర్తి అంటే విజయవాడలో ఆయుర్వేద వైద్య ప్రచారానికి షష్టిపూర్తి అన్నారు. ఆంధ్రదేశంలో చక్కని ఆయుర్వేద పరిశోధన కేంద్రం అవసరం అన్నారు.

డాక్టర్ పారుపూడి విశ్వేశ్వరరావు ప్రసంగిస్తూ హైదరాబాదులో ఆయుర్వేద పోస్టు గ్రాడ్యుయేటు కేంద్రం దేశ్యజగల సూచన లున్నాయన్నారు.

డాక్టర్ కంభంపెట్టు విష్ణువర్ధనరావు కృతజ్ఞత పలుకుతూ ఆయుర్వేద ఒషధులతో ఈనాడు ప్రజలకు పరిచయం ఎంతైనా అవసరం అన్నారు.

బలవర్ధక ఆహారలోపం
చిన్నపిల్లలలో ఎక్కువ అని అధికార పరిశీలనలో వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: పోషకాహారం సరిగా లేకపోవటం వలన దేశంలో 70 శాతం మంది ప్రజలు దెబ్బ తింటున్నారు. వీరిలో అధిక సంఖ్యాకులు బడి చదువు దశకు చేరుకోని చిన్న పిల్లలు. పై 70 శాతం మంది వ్యయం చేసేస్తోమతలత్యల్పమైన వర్గానికిచెందినవారు.

ఈ విషయాలు, ఆరోగ్యశాఖ డైరెక్టర్ జనరల్ కార్యాలయంలోని న్యూట్రిషన్ విభాగం వారు జరిపిన పరిశీలనలో వెల్లడి అయినవి.

వ్యయం చేసే స్తోమతు తక్కువగా పుష్టి వర్గాలలోను, తక్కువ వయస్సుగల వారిలోను, మాంసకృత్తుల లోపం ఎక్కువగా వుందని ఆ పరిశీలనలో వెల్లడయింది. అధిక వ్యయం చేయగల వర్గాలు తీసుకొనే ఆహారంలో మాంసకృత్తులు లోపం వుండదని, కావలసినదానికంటే అధికంగానే వారి ఆహారంలో మాంసకృత్తుల భాగం వుంటున్నదని ఆ పరిశీలనలో వెల్లడయింది.

సికింద్రాబాద్ స్టేషన్‌వద్ద జేబు దొంగల బెడద

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 19: సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లుటేరు జేబుదొంగల కేంద్రంగా మారి పోయినట్లు, కనిపిస్తున్నది. ఈ జేబు దొంగలు ఉద్యోగస్తులు దుస్తులు ధరించి, బస్సులలోను, స్థానిక రైళ్లలోను రద్దీఎక్కువగా ఉండే సమయాల్లో, ఆఫీసులవేళల్లో, ఉద్యోగస్తులలాగ తిరగడం గోచరిస్తున్నది.

రాత్రివేళల్లో కూడా వీరు మూడవ తరగతి వెయిటింగ్ రూములవద్ద, బస్‌షెడ్‌లవద్ద తమ కార్యకలాపాలు సాగించడానికి చేరుతున్నారు.

పోలీసులు, రైల్వే రక్షక భటులు, టికెట్ ఇన్‌స్పెక్టర్లు, ఉన్నప్పటికీ, ఆదివారాన్ని అల్లరి చేయడం, సామాన్య దొంగతనం తరచుగా జరుగుతూనే వున్నాయి.

ఇది చాలట్టు, రైల్వే స్టేషన్ ఎదుట వున్న పార్కు వ్యభిచారిణులకు కూడారిగా మారిపోయింది. పోలీసులు తరచుగా దాడులు జరుపుతూన్నప్పటికి పరిస్థితి మారలేదు.

జాతీయ ప్రజాస్వామ్య సంఘటన ఏర్పాటుకు కృషి
కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం నిర్ణయం

పట్నా, ఫిబ్రవరి 19:

రామ అనుయాయులలో వెల్లడవుతున్నటువంటి ఉత్సాహం పట్ల సంతృప్తి చెందినట్లు కన్పించిన కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం, తొమ్మిది రోజుల సమావేశాన్ని ముగించింది.

ప్రజాస్వామ్య పద్ధతులద్వారా శాంతియుత పరిణామం సంభవం అన్న సిద్ధాంతం పట్ల నాయకులు తమ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. శ్రీ ఎస్.ఏ.డాంగే, ప్రధానకార్యదర్శి శ్రీ చంద్రరాజేశ్వరరావు నాయకత్వంక్రింద పార్టీ అధిష్ఠాన నవర్గంమొన్నటివిస్తృతకలలో ఎలాంటిహామీలు లేకుండాతిరిగి ఎన్నిక కావడాన్నిబట్టి, పై శాంతియుత పరిణామ సిద్ధాంతాన్ని మహాసభలకు హాజరైన 800 పైచిలుకు ప్రతినిధులు ఆమోదించారని విదిత మవుతోంది.

కమ్యూనిస్టు వ్యతిరేకులు ప్రస్తుతం ప్రజలలో అసహ్యతతో పాలయ్యారని, కొన్ని సంవత్సరాల క్రితం కేరళ, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బంగాల్‌లలో మాత్రమే పార్టీ ప్రభావం వుండేదని, ఈనాడు పార్టీ ఒక ముఖ్యమైన జాతీయ రాజకీయ శక్తిగా రూపొందినదని నాయకులు తమ అనుచరులతో చెప్పారు.

మహాసభతో రాజకీయ తీర్మానాన్ని ఎకగ్రీవంగా ఆమోదించారు.

వామపక్ష శిబిరంలో సమైక్యాన్ని సాధించాలని పార్టీ కృతనిశ్చయానికి వచ్చింది.

పార్టీ బొంబాయి మహాసభ నుంచి ఇప్పటి వరకు జరిగిన ఆర్థిక సంక్షోభాన్ని గురించి రాజకీయ తీర్మానంలో పునర్నిర్మించారు. ఆంగ్లో—అమెరికన్ సామ్రాజ్యవాదులు ఆర్థికంగా జరిపిన దోపిడికి కాంగ్రెస్ పార్టీ లొంగిపోయినదని తీర్మానంలో ఆరోపించారు. ఈ ఆర్థిక సంక్షోభ మూలంగా కాంగ్రెస్ గుత్తాధిపత్యం బద్దలయిందని పార్టీ అభిప్రాయ పడింది.

నానాటికి పెరుగుతున్న వామపక్ష శక్తులపై ఎదురుదెబ్బ తీయడానికి మితవాద అభివృద్ధి నిరోధక శక్తులు ప్రతీకార చర్యకు దిగాయని, ఇందుకు సతంత్రపార్టీ, జనసంఘం పార్టీలు తోడ్పడుతున్నాయని పార్టీ విమర్శించింది.

పార్లమెంటరీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ వ్యతిరేక సూత్రంగా వామ పక్షాల కంటే మితవాద పక్షాలే ఎక్కువ సమాజనం సిద్ధించినదని, పైనపేర్కొన్న రెండు మితవాదపక్షాలు రాష్ట్రాలలో సంయుక్త విధాయక్ దళాన్ని వెనుకనుంచి నడుస్తున్నాయని పార్టీ ఆరోపించింది. అంచుచేత ఆరుఅంశాలు కార్యక్రమ ప్రాతిపదికపై జాతీయ ప్రజాస్వామ్య సంఘటనను ఏర్పాటుచేయడానికి కృషిచేయాలని పార్టీ తీర్మానించింది.

ప్రజాస్వామ్య రక్షణకు పోరాటం సాగించాలని, రాష్ట్రాలపై కేంద్రం ఆధిపత్యాలు తగ్గించాలని, గవర్నర్ పదవిని రద్దుచేయాలని, వేతనాలు ఉపాధి జీవన ప్రమాణాలు, భూసంస్కరణలు, ధరల విధానం బ్యాంకులు, సాధారణ ఓటు, చమురు ఎగుమతి వ్యాపారం జాతీయకరణ, విదేశీ బుణాలపై మారటోరియం, భాషాసమస్యపై ఏకాభిప్రాయం మొదలైనవాటి సాధనకు పోరాటం జరపాలని ఆ కార్యక్రమములో పేర్కొన్నారు.

అతివాద కమ్యూనిస్టుపార్టీని ఈ పార్టీ విమర్శించింది. కొంతమంది అతివాదులు తిరిగి ఈ పార్టీలో చేరగలరని ఆశిస్తున్నారు.

(యు. ఎన్. ఐ.)

దేశంలో లైసెన్సులు లేని రేడియోలు
10 లక్షలకు పైగా కలవట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: తంతి—తపాలా శాఖవారు గత ఎడాది దేశంలో లైసెన్సులు లేని రేడియోలను 1,00,000 పట్టుబడ్డారు. ఇవి కాకుండా పది లక్షల సెట్లు దేశంలో వున్నాయని అంచనా వేస్తున్నారు.

లైసెన్సులు లేకుండారేడియోలు తయారు చేసేవారు, మరమ్మతు చేసేవారు, దొంగ రవాణాదారుద్వారా ఇవి వ్యాప్తిలోకి వచ్చాయి. లైసెన్సులురద్దు అయిన సెట్లు 7,00,000 వరకు వున్నాయి.

విశాఖ కోర్టులకు ప్లీడర్ల గైరుహాజరు
భాషావిధానానికి నిరసనగా

విశాఖపట్నం, ఫిబ్రవరి 19: ప్రభుత్వం భాషా విధానానికి "నామమాత్రపు" నిరసన సూచికంగా, విశాఖపట్నం న్యాయవాదుల సంఘం సభ్యులెవరూ నేడు కోర్టుకు హాజరు కాలేదు.

హిందీ వ్యతిరేకాందోళన ఫలితంగా పెక్కు రోజులుగా మూతపడివున్న ఆంధ్రవిశ్వ విద్యాలయ కళాశాలలు నేడు తెరిచి తెరువబడ్డాయి. అయితే యిళ్ళకు వెళ్ళిపోయిన విద్యార్థులు తిరిగి కాలేజీలకు రావడానికి చాలినంత వ్యవధి ఉండేందుకుగాను ఫిబ్రవరి 22న ఆందోళన విరమించాలని విద్యార్థుల సమిష్టి కార్యాచరణ సంఘం చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని, విద్యార్థులు నేడు కూడతరగతులకు హాజరు కాలేదు.

ఆంధ్రమెడికల్ కాలేజి, వికాస్ ఎ.వి.ఎస్ కాలేజి, యితర విద్యాసంస్థలు మామూలుగానే పని చేస్తున్నాయి.

జాతీయ రహదారి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7, మ॥ 1_50, సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1_30, సా॥ 6, రా॥ 9.]

బుధవారం, ఫిబ్రవరి 21

హైదరాబాద్—ఎ
405.4 మీ
ఉ. 6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 7.15 ఖయాల్ 7.45 సూక్తి ముక్తావళి
మ. 11.45 పాటశాలకు 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 మహిళా సమాజం 1.40 చిత్రసీమ
సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 ముఖ్య ప్రకటనలు 6.30 వ్యవసాయిక విషయాలు 7.15 తెలుగుబాట 7.30 లలిత సంగీతం 7.50 పద్యపఠనం 8.00 "సందడిగల ఇల్లు" 8.30 గాత్రం 9.15 ఢిల్లీనుండి రిలే 10.40 జన గణ మన.

హైదరాబాద్—బి
కడప 333.3 మీ
విశాఖపట్నం 322.6 మీ
సా. 5.55 నుండి రా. 10.40 వరకు
283. మీ
మ. 2.00 చిత్రపటాలు 2.20 సుగం సంగీత్ 2.50 సుగం సంగీత్ రా. 8.00 చిత్రపటాలు 8.30 ఖయాల్ 9.00 సుగం సంగీత్ 10.00 జన గణ మన.

విజయవాడ
357.1 మీ
ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తి ముక్తావళి 7.15 హైదరాబాద్ నివి
మ. 11.45 ఉన్నత పాటశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 మహిళా సమాజం.
సా. 5.30 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 వాద్య బృందము 6.30 మధుమన్ 6.45 తెలుగుబాట 7.15 సంటిమీమలు 7.45 శ్రీ నెల పాట 7.50 వాద్య సంగీతం 8.00 "సందడిగల ఇల్లు" 8.30 చిత్రతరంగిణి 9.15 ఢిల్లీనుండి రిలే 10.35 జన గణ మన.

మద్రాసు—ఎ
416.7 మీ
ఉ. 6.00 వందేమాతరం 6.45 సంగీతాభ్యాసం 8.15 గాత్రం 8.45 చిత్రగానం 9.15 పరిమిత్ 9.45 వీణ 10.00 గాత్రం
మ. 12.30 పాటశాలకు 1.00 స్త్రీలకు 1.30 వాద్యగోష్ఠి 1.45 చిత్రగానం
సా. 5.30 సంగీత పాటము 5.45 పెళ్ళికై 6.30 క్లారినెట్ 6.45 చిత్రగానం 9.30 సంగీతోత్సవ ఘట్టాలు 10.00 చిత్రగానం 11.05 జనగణమన.

* * ఆకాశవాణి * *

బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన సమస్య: కేంద్రమంత్రివర్గ తుది నిర్ణయం వాయిదా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:

పశ్చిమ బెంగాల్ రాజకీయ పరిస్థితిపై ఒక గంటసేపు చర్చించిన తర్వాత కేంద్ర మంత్రివర్గం, రాష్ట్రపతిపాలన సమస్యపై తుది నిర్ణయాన్ని ప్రస్తుతానికి వాయిదా వేసింది.

పశ్చిమ బెంగాల్ పరిస్థితిని 'అంతర్గత సమస్యలకు సంబంధించిన ఉపసంఘం' సమీక్ష చేసిన అనంతరం కేంద్ర మంత్రి వర్గం సమావేశమై చర్చించింది.

అంతకు ముందు బెంగాల్ ముఖ్యమంత్రి డా. పి.సి. ఘోష్, కాంగ్రెస్ నాయకులు దేశాయాంగ మంత్రి శ్రీ చవాన్‌ను, తదితర కేంద్ర నాయకులను కలుసుకుని మాట్లాడారు.

కేంద

ప్రత్యక్ష పన్నుల వ్యవస్థ సడలింపు

1968-69 వార్షిక బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రకటించే సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:

ఈ నెల 29 వ తేదీన పార్లమెంటుకు సమర్పించనున్న 1968-69 వార్షిక బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వ ఎక్సైజ్ సుంకాలు, ప్రత్యక్ష పన్నులకు సంబంధించిన నిబంధనలను సులభతరం చేసే వివిధ చర్యలను ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రకటించగలరని తెలుస్తున్నది.

బడ్జెట్ ప్రవేశ పెట్టడానికి వారం రోజులు ముందుగా, 1967—68 సంవత్సరంలో ఆర్థిక రంగంపై సమీక్షగల నివేదికను పార్లమెంటుకు సమర్పిస్తారు.

పారిశ్రామిక రంగంలో సంభవించివున్న మాంద్యాన్ని ఎదుర్కొనేందుకు తీసుకున్న చర్యలను సమీక్షించే ప్రకటన కూడా చేయబడుతుంది.

పన్నుల సంస్కరణలలోపాటు, ఆదాయం పన్ను ఎగవేతను అరికట్టి రెవిన్యూ పెరగడానికి తీసుకునే చర్యలను కూడా ఆర్థిక మంత్రి ప్రకటిస్తారని భావిస్తున్నారు.

పన్నుల చట్టాలను సులభతరంచేయడానికి, పనూళ్ళ యంత్రాంగాన్ని కట్టుదిట్టం చేయడానికి గల ప్రధానోద్దేశం దేశీయ వనరుల సమీకరణను ఇతోధికం చేయడమేనని పేర్కొనబడింది.

లోటుదారి ఆర్థిక విధానంపై ప్రభుత్వం తన వైఖరిని ప్రకటించగలదట.

1968—69 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వ రంగానికి ప్రణాళిక పెట్టుబడులు కేటాయించబడుతవని, కాని వచ్చే యేడాదిలో ఈ కేటాయింపులు తగ్గగలవని సూచనగా తెలియవచ్చింది.

వినియోగదారుల నిత్యావసర వస్తువుల సరఫరా పరిస్థితి మెరుగు పడినటు శ్రీ మొరార్జీ క్రిందటేడు పార్లమెంటులో చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు రెండింటిలోను పెట్టుబడులు, అభివృద్ధి కార్యక్రమాలు పెరగడానికి గల అన్ని అవకాశాలను అన్వేషించగలనని కూడా ఆయన చెప్పారు.

ఈ యేడాదిలో ఆహార ధాన్యాల ఉత్పత్తులు 950 లక్షల టన్నుల మేరకు వుండవచ్చునని అంచనా వేస్తున్నందున, ఆహార రంగం పరిస్థితి కుదుట పడవచ్చునని భావిస్తున్నందున ఆహార రంగంలో మళ్ళీ జాగ్రత్తలు తీసుకునే చర్యల గురించి ఈసారి బడ్జెట్‌లో ప్రస్తావించబడక పోవచ్చునని తెలుస్తున్నది.

వచ్చే ఏడాదిలో ఆర్థిక విధానం, దేశంలో పెద్ద యెత్తున సంభవించిన నిరుద్యోగ పరిస్థితిని, ముఖ్యంగా ఇంజినీర్లు, టెక్నీషియన్లు నిరుద్యోగ సమస్యను, దృష్టిలో పెట్టుకుని రూపొందించబడుతుంది.

పన్నుల విధానం సులభతరం చేయడంపై ప్రభుత్వ నిర్ణయాలు భూతలింగం కమిటీ సిఫారసులపై ఆధారపడి వుంటవి. అలాగే, ఎక్సైజు సుంకాల విధానం సడలింపుపై నిర్ణయాలు వికసభ్య కమిటీ చేసిన సిఫారసులపై ఆధారపడి వుంటాయి.

వార్షిక డిపాజిట్ పథకాన్ని రద్దు చేయాలని, దీన్ని కొనసాగిస్తే ప్రత్యక్ష పన్నుల విధానాన్ని సులభతరం చేయడం సాధ్యపడదని భూతలింగం కమిటీ సిఫారసు చేసింది. ఈ పథకాన్ని రద్దు చేయాలని పార్లమెంటు పబ్లిక్ ఎక్కౌంట్స్ కమిటీ కూడా సూచించింది.

ఈ యేడాదిలో రెవిన్యూ రాబడి లోటుకు పన్నుల పెరుగుదల తగ్గడం, కరువుభత్యం రేట్లు పెరిగినందున అదనపు ఖర్చు తటస్థించడం ప్రధాన కారణాలు.

క్రిందటి ఏడాది బడ్జెట్‌లో 11 కోట్ల రూపాయల మేరకు పన్నుల వెసులుబాటు కలిగించడం, ఎగుమతి సుంకాలు తగ్గించడం రెవెన్యూ ఆదాయం తగడానికి మరొక కారణం.

గుప్తధనం విషయంలోను, రాష్ట్రాలు వోవర్ డ్రాఫ్టులు తీసుకొనడాన్ని నిరోధించే విషయంలోను తీసుకునే చర్యలపై కూడా శ్రీ మొరార్జీ తన బడ్జెట్‌లో ప్రకటించగలరని తెలుస్తున్నది.

—:o:—

పాగోలు గ్రామంలో దారుణ హత్య

ఒక వ్యక్తి అరెస్టు

(స్టాఫ్ రిపోర్టర్)

బందరు, ఫిబ్రవరి 18—దిని తాలూకా పాగోలు గ్రామంలో డాక్టర్ కంటమనేని పుండరీకాక్షుడు (30) 17 వ తేదీ రాత్రి హత్య చేయబడ్డాడు. ఈయన భార్య పద్మ సలోచనపై కూడా హత్యా ప్రయత్నం జరిగింది. అయితే ఆమె స్పృహ కోల్పోగా ఇక్కడ జిల్లా ప్రధాన ఆసుపత్రికి చేర్చారు. ఇంకా స్పృహ రాలేదు. పరిస్థితి ప్రమాదకరంగా వుంది. భార్యాభర్తలిద్దరూ అమెరికాలో చదువుకొని పి. హెచ్. డి. పొందారు. వీరింట్లో పని చేసే నవుకరు కాగిత గుర్నాథం ఈ హత్య చేశాడని పోలీసులు చెబుతున్నారు. ఆతనిని అరెస్టు చేశారు. వీరి ఆస్తి నవుకరు అజమాయిషీలో వుంటూ వుండేదని, భార్యభర్త లిరువురు అమెరికా నుంచి విడ్రాల్ లెక్కలు చూసుకోగా 40 వేల రూపాయలు నష్టం వచ్చినటు తేలిందని, దీనిపై యజమానికి, నవుకరుకు మధ్య వాదోపవాదాలు జరిగాయని, గుర్నాథం కత్తితో పొడిచాడని పోలీసులు చెబుతున్నారు. సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఆంజనేయులునాయుడు దర్యాప్తు చేస్తున్నారు.

యు.పి.లో డబ్ల నాయకత్వం

ఎన్నికపై సమన్వయ కమిటి వైఫల్యం

లక్నో, ఫిబ్రవరి 18—కొత్త నాయకుని ఎన్నుకొనడంకోసం ఉత్తరప్రదేశ్ సంయుక్త విధాయక దల్ సర్వసభ్య సమావేశం రేపు జరుగనున్న దృష్ట్యా, దల్ సమన్వయ కమిటీ నేడు సమావేశమైంది. కొత్త నాయకుని విషయంలో ఏ అభ్యర్థి పేరుపైనా ఏకాభిప్రాయానికిరావడంలో సమన్వయ కమిటీ విఫలమైంది. సమన్వయ కమిటీ నేడు రెండు గంటలసేపు సమావేశం జరిపింది. ఎస్. ఎస్. పి., స్వతంత్ర పార్టీల ప్రతినిధులు హాజరు కాలేదు. దల్‌లోని అన్ని వదవులనుంచి ఎస్. ఎస్. పి. ఇదివరకే వైదొలగింది.

శ్రీ రామచంద్ర వికల్ (ఇండిపెండెంట్)ను కొత్త నాయకునిగా ఎన్నుకోవాలని ఒకవర్గం కోరగా, కొత్త నాయకుని పేరును భారతీయ క్రాంతిదల్ సూచించాలని మరొక వర్గం పేర్కొన్నది.

సమన్వయ కమిటీ రేపు కూడా సమావేశమవుతుంది.

సంయుక్త దల్‌లో చాలామంది సభ్యులు మళ్ళీ చరణ్‌సింగునే నాయకత్వానికి ఒప్పించాలని కోరుతుండగా, ఎస్. ఎస్. పి. ఇందుకు గట్టిగా వ్యతిరేకిస్తున్నటు తెలియవచ్చింది.

ఇదిలా వుండగా దల్‌కు చెందిన కొంత మంది సభ్యులు కాంగ్రెసును బలపరచడానికి హామీ ఇచ్చినందున సంయుక్త దల్ ఇప్పుడు మెజారిటీ కోల్పోయిందని రాష్ట్ర కాంగ్రెసు నాయకులు చెబుతున్నారు.

ఎస్. ఎస్. పి. అధ్యక్షుడు ఎస్. ఎమ్. జోషి రేపు ఇక్కడకు వచ్చినప్పుడు రాష్ట్ర పార్టీ వైఖరి కొంత సడలించబడవచ్చునని కూడా తెలుస్తోంది.

ఎస్. ఎస్. పి. కమ్యూనిస్టుల సమిష్టి వ్యూహం

లక్నో, ఫిబ్రవరి 18—కొత్త నాయకుని ఎన్నుకునేందుకు శ్రీ చరణ్ సింగ్ రేపు ఏర్పాటు చేస్తున్న సంయుక్త విధాయక దల్ సర్వ సభ్య సమావేశాన్ని, తమ పార్టీ బహిష్కరిస్తున్నదని ఉత్తరప్రదేశ్ ఎస్. ఎస్. పి. నాయకుడు, మాజీ కార్మిక మంత్రి శ్రీ ప్రభునారాయణసింగ్ నేడిక్కడ ప్రకటించారు.

ఎస్. ఎస్. పి. అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎమ్. జోషి రేపు ఉదయం ఇక్కడకు వచ్చి కొత్త నాయకుని ఎన్నిక సమస్యపై తమ పార్టీ నాయకులతో చర్చలు జరుపుతారు.

మితవాద కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ. డాంగే పాట్నానుంచి ఢిల్లీ వెడుతూ లక్నోలో ఆగి తమ పార్టీ రాష్ట్ర నాయకులతో తాజా పరిణామాలపై చర్చిస్తారు.

లక్నో విమానాశ్రయంలో శ్రీ ఎస్ ఎమ్. జోషికి, శ్రీ డాంగేకు మధ్య సమావేశాన్ని ఏర్పాటు చేయాలని మితవాద కమ్యూనిస్టు నాయకులు ప్రయత్నిస్తున్నారు. పరిస్థితిని ఎదుర్కొనడానికి ఉభయులు సమిష్టి వైఖరి అనుసరించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేయదలచారట.

రాష్ట్ర మితవాద కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ రమేష్ సిన్హా, రిపబ్లికన్ పార్టీ కార్యదర్శి శ్రీ గయ ప్రసాదు ప్రసంత్, ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ ప్రభునారాయణసింగులు నేడు సుదీర్ఘ చర్చలు జరిపారు.

ఆ తర్వాత శ్రీ సిన్హా, శ్రీ ప్రసంత్‌లు ఇరిగేషన్ మంత్రి ఉదిత్ నారాయన్ శర్మ (బి. కె. డి.)ను కలుసుకున్నారు.

సంయుక్త దల్ కనీస కార్యక్రమానికి అంగీకరించి ఏ వ్యక్తి అయినా సరే కొత్త నాయకుడుగా ఎన్నిక కావడానికి తనకు అభ్యంతరం లేదని శ్రీ ప్రభునారాయన్ సింగ్ పత్రికల వారితో చెప్పారు. కనీస కార్యక్రమాన్ని అమలు పరచడంపైనే ఎస్. ఎస్. పి. ఆసక్తి చూపుతున్నదన్నారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని నిలిపివేయడం చేయాలనే తమ పార్టీ కోరుతున్నదని దల్‌లో భాగస్వామిగా తప్పక వుంటుందని ఆయన చెప్పారు.

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ రామ్ ప్రకాశ్ (జనసంఘం), నేడు ఢిల్లీలో వున్న ఎస్. ఎస్. పి. నాయకుడ శ్రీ మధులిమాయేతో టెలిఫోన్‌లో సంభాషణలు జరిపారు.

చరణ్ సింగ్ ప్రకటన

బరేల్లీ, ఫిబ్రవరి 18—ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్ నేడిక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ, తనను మళ్ళీ ఎన్నుకున్నప్పటికీ దల్ నాయకత్వాన్ని స్వీకరించే సమస్యలేదని స్పష్టీకరించారు.

భారతీయ క్రాంతిదల్ సంయుక్త దల్‌ను బలపరచగలదని, దల్‌నుంచి విడిపోయి కాంగ్రెస్‌లో చేరే ప్రశ్నలేదని కూడా ఆయన స్పష్టం చేశారు.

యోగాసన పద్ధతుల ప్రాముఖ్యం

శ్రీ మొరార్జీ వివరణ

బొంబాయి, ఫిబ్రవరి 18: మనో వాక్ కర్మల ధర్మపథాన్నే అవలంబించడం ద్వారా ప్రజలు ఆధ్యాత్మిక జీవనాన్ని అనుసరించాలని ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు కోరారు. స్వామి సత్యానంద సరస్వతిచే నిర్వహింపబడుతున్న యోగ పద్ధతులపై ఆరు రోజుల అంతర్జాతీయ గోష్ఠికి ఆయన ప్రారంభోత్సవం చేశారు.

యోగాసన పద్ధతులను ఆచరించడంవల్ల మనిషిని మనిషి లోబరుచుకోవాలనే అభిప్రాయం సమాజంనుంచి తొలగిపోయి శారీరక, మానసిక సౌఖ్యం, శాంతి లభిస్తాయని ఉపప్రధాని అన్నారు. కార్యాచరణలో సంపూర్ణ సామర్థ్య ప్రదర్శనమే యోగమని, సంయుక్త దృక్పథం, భక్తిమార్గం, ఆచరణ సంపూర్ణ సామర్థ్య సాధనకు మార్గమని ఆయన వివరించారు. యోగశాస్త్రం మానవ సమాజానికి భారత్ ఇచ్చిన సాటిలేని బహుమానమని ఆయన అన్నారు.

—:o:—

విమానంలో నుంచి హిమాలయ దృశ్యం

సమితి వాణిజ్య మహాసభ ప్రతినిధుల విహారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: సమితి వాణిజ్య అభివృద్ధి మహాసభకు విచ్చేసిన ప్రతినిధులు కొందరు నేడు హిమాలయ పర్వత శ్రేణిని విమానంలోనుంచి చూచి ముగ్ధులయారు.

ఐ. ఎ. సి. వైకౌంట్ విమానం "మహారాష్ట్ర"లో ఈ ప్రతినిధులు రమణీయమైన హిమాలయాల మీదుగా ప్రయాణం చేశారు. ఒక గంటసేపు వారు అక్షరాలా ప్రపంచ శిఖరంపై విమానంలో తిరిగారు.

దృశ్యం ఎంతో మనోహరంగా వుందనీ, సుందరమైన ఆ దృశ్యం తమందర్నీ ముగ్ధులను చేసిందనీ సమితి వాణిజ్య అభివృద్ధి ప్రతినిధులు పేర్కొన్నారు. ఇది వారికి మరుపురానిరోజు.

త్రివేణీ సంగమంలో ఉపాధ్యాయ అస్థికల నిమజ్జనం

అలహాబాద్, ఫిబ్రవరి 18: స్వర్గీయ దీన్‌దయాల్ ఉపాధ్యాయ అస్థికలను నేటి మధ్యాహ్నం ఇక్కడ త్రివేణీ సంగమంలో వేద మంత్రోచ్చారణల మధ్య నిమజ్జనం చేశారు. ఈ అస్థికలతో కూడిన కలశంతో ఉదయం 10 గంటలకు స్వరూప్‌రాణి పార్కునుంచి బయలుదేరిన పూరేగింపు యమునానది ఒడ్డునగల చరిత్రాత్మకమైన అక్బర్ కోటకు దిగువనగల గట్టుకు చేరడానికి రెండున్నర గంటల సమయం పట్టింది.

—:o:—

విద్యార్థుల ప్రవర్తనకు తలిదండ్రుల బాధ్యత

కాంగ్రెస్ కార్యకర్తల సభలో మంత్రి రామలింగరాజు ఉద్బోధ

విజయవాడ, ఫిబ్రవరి 18: నేటి విద్యార్థులు దుష్టశక్తులకు లోనై అక్రమ మార్గాలలో వ్యవహరిస్తున్న సమయంలో తల్లిదండ్రుల బాధ్యత ఎంతైనా వుందని యీ రోజు యిక్కడ ఆంధ్రప్రదేశ్ ధర్మదాయ, దేవాదాయశాఖల మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు హెచ్చరించారు. పిల్లలను రోడ్డు మీద వదలివేసి తల్లిదండ్రులు తమ బాధ్యతను విస్మరిస్తే మహనీయులెందరో ఎన్నో త్యాగాలు చేసి సాధించిన స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం ఏమైపోతుంది? అని ఆయన ఉద్రేకంగా ప్రశ్నించారు.

ఈ నాడు ఆంధ్రరత్న భవనంలో జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సభలో శ్రీ రామలింగరాజు ప్రసంగించారు. సిటీ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు స్వాగతం చెపుతూ, కాంగ్రెసు కార్యకర్తలు తమ దైనందిన కార్యకలాపాలకు తోడు నలుకు ఒక సారి మంత్రి పర్యటనలు రావించి, వారివల్ల ఉత్తేజం పొందాలని, నూతన సంవత్సరానికి కార్యక్రమం రూపొందింపబడిందని ఆ కార్యక్రమ పథకానికి మంత్రి శ్రీ రామలింగరాజు యీ నాడు ప్రారంభోత్సవం చేస్తున్నారని అన్నారు. కార్యదర్శి శ్రీ కె. సుబ్రహ్మణ్యం వందన సమర్పణ చేశారు.

మనలో ఎన్ని అభిప్రాయ భేదాలున్నా ప్రజలలో ఎంత అసంతృప్తి వున్నా నేడు ప్రజల పరమైన సార్వభౌమాధికారాన్ని నుస్థిరం, శాశ్వతంచేసి భవిష్యత్ తరాల వారికి అందచేసే ధర్మకర్తలుగా కాంగ్రెసు కార్యకర్తలు వ్యవహరించాలని ఉద్బోధించారు.

కాంగ్రెసు వారు అన్నైక్యతతో పెనగులాడుతూ కాంగ్రెసు సంస్థకు, కార్యక్రమానికి విద్రోహం కలిగిస్తే దేశంలో ఎటువంటి పరిస్థితి కలుగుతుందో పశ్చిమ బెంగాల్ ప్రత్యక్ష సాక్ష్యం యిస్తోందని విశదం చేశారు.

—:o:—

ప్రేలుడువల్ల ఇద్దరి మృతి

వారణాసి, ఫిబ్రవరి 18—మొఘల్‌సరాయ్‌కి కొద్ది మైళ్ళ దూరంలో గల ఆరీ నగర్ గ్రామంలో నిన్న రాత్రి జరిగిన ఒక ప్రేలుడులో ఇద్దరు వ్యక్తులు మరణించారని, మరొకబాలుడు గాయ పడ్డాడని నే డిక్కడకు అందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

భూటాన్ రాజు హిజ్ మెజెస్టీ డ్రక్ గ్యాల్పో యిటేవల రాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుసేన్‌ను దర్శించారు

భారత పారిశ్రామిక ప్రగతికి విదేశీ సహాయం ఆవశ్యకత

ఉప ప్రధాని శ్రీ మొరార్జీ వివరణ

బొంబాయి, ఫిబ్రవరి 18:

దేశ పారిశ్రామిక ప్రగతికి, సాంకేతిక విజ్ఞానాభివృద్ధికి సహాయం చేసే విదేశీ సహకారాన్ని భారత్ హర్షిస్తుందని భారత ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ నేడిక్కడ అన్నారు

అయితే విదేశీ పెట్టుబడి దారులు తమ సహాయక కృషి దాతృత్వ పూరితములు కావని, ఆర్థిక, వ్యాపారిక సంబంధములైనవిగా గుర్తించుకోవాలని ఆయన అన్నారు.

బొంబాయికి సమీపంలోని థానా—బెల్లాపూర్ పారిశ్రామిక ప్రాంతంలో బ్రిటిష్, అమెరికన్ సహాయంతో 14 కోట్ల రూపాయలతో నిర్మించిన పెట్రోకెమికల్ కర్మాగారానికి (పారిశ్రామిక సంస్థకు చెందినది) ఆయన ప్రారంభోత్సవం చేశారు.

సాంకేతిక విజ్ఞానం శీఘ్రగతిని అభివృద్ధి చెందుతున్న ఈ రోజులలో ఇతరుల సహాయ, సహకారములేనిదే ఏ దేశం ప్రగతిని సాధించలేదని శ్రీ దేశాయ్ అన్నారు. పరస్పర ప్రయోజనం, మానవ సంక్షేమ శ్రేయస్సు దృష్ట్యా సహకారం అవసరమన్న విషయం కూడా గుర్తించుకోవాలన్నారు. ప్రపంచాన్ని బీద, ధనిక వర్గాలుగా చీల్చడం మానవాళి అభ్యన్నతికి ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు.

శాశ్వత ప్రపంచ శాంతి ఆదర్శాన్ని సాధించాలంటే, అన్ని దేశాల స్వాతంత్ర్యం; ఆర్థిక, సాంఘిక సంక్షేమంలో తులతూగడం అవసరమన్నారు. వాతావరణం, ప్రకృతి వనరులలో ఒకదేశానికి మరొక దేశానికి మధ్య తేడాలు వున్నప్పటికీ, మానవులంతా ఒకటేనన్న ఏకీభావం పెంపొందాలని, ఒక్క చైనాలో తప్ప మిగతా అన్ని దేశాలలో ఇది స్పష్టంగా కానవస్తున్నదని శ్రీ దేశాయ్ అన్నారు. యుద్ధం మంచిదికాదని, శాంతి అత్యవసరమని, ప్రజలంతా సంఘీభావంతో ప్రగతి సాధనకు కృషి చేయాలన్న విషయం చైనా ఒకనాటికి గుర్తిస్తుందని తాను ఆశిస్తున్నానన్నారు.

ఢిల్లీలోని సమితి వాణిజ్య, అభివృద్ధి మహాసభను గురించి ఆయన ప్రస్తావిస్తూ, వాంఛనీయమైన అన్ని అంశాలు సాధించడం ఒక మహాసభకు సాధ్యం కాకపోయినా, దీనివల్ల చాలా మేలు కలుగుతుందనడంలో తనకెలాంటి సందేహం లేదన్నారు. వివిధ దేశాలు సంక్షేమానికి ఈ చర్యలు ఎంతో దోహదకరం కాగలవన్నారు.

డా॥ కట్టూ మృతి

ప్రధాని సంతాపం

అలహాబాద్, ఫిబ్రవరి 14—డాక్టర్ కైలాసనాథ్ కట్జూ మృతికి తాను చాల విచారించానని, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతులను అందజేస్తున్నానని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఒక సందేశంలో తెలిపారు.

ఉప రాష్ట్రపతి సంతాపం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: ఉపరాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి డాక్టర్ కైలాసనాథ్ కట్జూ మృతికి సంతాపం ప్రకటిస్తూ, ఆయన మరణం వల్ల జాతికి ఎన్నో త్యాగాలు చేసిన వృద్ధనాయకుని దేశం కోల్పోయిందని అన్నారు.

—:o:—

సింహళంలో ఇటలీ రాయబారికి కత్తిపోట్లు

కొలంబో, ఫిబ్రవరి 18: సింహళంలో ఇటాలియన్ రాయబారి డాక్టర్ ఇ. స్. సన్నవెరినో నేటి మధ్యాహ్నం ఎవరో గుర్తు తెలియని వ్యక్తి కత్తిపోట్లకు గురి అయ్యాడు. దవుత్య కార్యాలయం అధికారులు ప్రయాణించు ఆంబులెన్స్‌లో ఈయనను ఆసుపత్రికి తీసుకువెళ్ళారు. కేసును దర్యాప్తు చేయడానికి దవుత్య కార్యాలయానికి వెళ్ళిన పోలీసు అధికారులను లోపలికి రానీయలేదని తెలుస్తున్నది. దవుత్య కార్యాలయానికి టెలిఫోన్ చేయగా సమాధానం కూడా లేదని తెలిసింది.

47 పట్టణాలపై వియత్నాంగ్ దాడి

సాన్‌ధియేట్ నగరంలో కొంత అక్రమణ

సైగాన్, ఫిబ్రవరి 18:

ఫైట్ కాంగ్ సేనలు గత అర్ధరాత్రి గడిచిన కొద్దిసేపటికి దక్షిణ వియత్నాంలో సైగాన్‌తో సహా 47 పట్టణాలపైన,

సైనిక స్థావరాలపైన దెబ్బతీశాయి

వియత్నామ్ సైన్యాలు గత అర్ధరాత్రి దక్షిణ వియత్నామ్‌లో సైగాన్ సహా 47 నగరాలపైనా, ఇతర సైనిక స్థావరాలపైనా ఆకస్మికంగా పెద్దరాకెట్లు, మోర్టార్లతో దాడులు జరిపాయి.

వియత్నామ్ సముద్ర తీరానగల ఒక రాష్ట్ర రాజధాని నగరం ఫాన్‌థియేట్ పై 500 మంది వియత్కాంగ్ సైనికులు మెరుపుదాడి జరిపి నగరంలో కొంత భాగం స్వాధీన పరచు కున్నారు. ఇది సైగాన్‌కు 90 మైళ్ళ దూరంలో వుంది. వియత్కాంగ్ సైన్యాలు నగరంలోని ఆసుపత్రిని, సెంట్రల్ జైలును వశపరచుకుని 500 మంది ఖైదీలను విడుదల చేశారు. అక్కడ ఇప్పటికీ పోరాటం కొనసాగుతున్నది.

సైగాన్, బియన్‌హోవా, మరికొన్ని పెద్ద విమాన స్థావరాలపై జరిగిన దాడులలో ఆరుగురు అమెరికన్లు మరణించగా, 190 మంది గాయపడ్డారని, ఆరు విమానాలు ధ్వంసమైనవని జనరల్ వెస్ట్‌మోర్‌లాండ్ కార్యాలయం నుంచి నేడు ప్రకటన వెలువడింది. మరి అనేక విమానాలు దెబ్బతిన్నా వాటిని బాగు చేయవచ్చునని, మొత్తం నష్టం 140 లక్షల డాలర్లు వుంటుందని తెలిపారు.

సైగాన్‌వద్ద గల టాన్‌సన్‌హట్ విమాన స్థావరం మీద వియత్కాంగ్ సైనికులు ఏడుమైళ్ళ దూరంనుంచి పదిస్థానాలలోవుండి 100 రవుండ్లు మోర్టార్లు, రష్యన్ 122 ఎమ్. ఎమ్ రాకెట్లతో కాల్పులు జరిపారు.

హ్యూ దుర్గంవద్ద పోరాటంలో 35 మంది కమ్యూనిస్టు సైనికులను వధించామని అమెరికా సైన్యాధికారి తెలియ జేశారు.

వియత్కాంగ్ దళాలు సైగాన్ నగరంపై నేటిరాత్రి మరొకసారి దాడి జరిపాయి.

నగరం మధ్య భాగంలోగల జాతీయ పోలీసు ప్రధాన కార్యాలయంపై వియత్కాంగ్ దళాలు నేటిరాత్రి తమ దాడిని కేంద్రీకరించినవని సైనిక పోలీసు వర్గాలవారు చెప్పారు. ఈ కార్యాలయంపై జరిగిన దాడిలో ఏడుగురు పోలీసులు మరణించారు.

శత్రుదాడులు ప్రతిఘటన

జాన్సన్ ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 18:

దక్షిణ వియత్నామ్‌లో కమ్యూనిస్టుల కొత్త దాడులను ప్రతిఘటించడానికి అవసరమైతే అదనపు సైన్యాలను పంపడానికి అమెరికా సిద్ధంగా వున్నదని అధ్యక్షుడు జాన్సన్ ప్రకటించారు.

దక్షిణ కాలిఫోర్నియాకు దూరంగా, సముద్రం మీదగల 'కాన్‌స్టెలేషన్' అనే విమాన వాహక నౌక పీఠ ఈ అర్ధరాత్రి జరిపిన పత్రికా గోష్ఠిలో జాన్సన్ మాట్లాడుతూ, వియత్నామ్‌లో వున్న అమెరికా సైన్యాధిపతి జనరల్ విలియమ్ వెస్ట్‌మోర్‌లాండ్ నుంచి కోరినట్లయితే అదనపు బలగాలను తప్పక పంపగలమని చెప్పారు.

ఎదురుచక్కం బలాన్ని అంచనా వేసుకుని, 525 వేల అమెరికా సేన చాలునని వెస్ట్‌మోర్‌లాండ్ భావించారని, కాని కమ్యూనిస్టులు గత మూడు వారాలుగా జరుపుతున్న దాడులలో అదనంగా 25 వేల సైన్యాన్ని యుద్ధ రంగంలోకి దింపడం జరిగిందని జాన్సన్ తెలిపారు.

శాంతి చర్చలకు హోనోయ్‌ని లొంగదీయడానికి ముందు వియత్నామ్ యుద్ధం మరింత దారుణంగా పరిణమించవచ్చునని వాషింగ్టన్‌లో రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

ఇప్పట్లో సంప్రతింపులకు అవకాశం లేదని జాన్సన్ వాషింగ్టన్‌లో స్పష్టంగా ప్రకటించిన 24 గంటలలోనే ఇక్కడకు వచ్చారు. ఆయన రాక అతి రహస్యంగా వుంచబడింది.

అమెరికా ప్రజలలో శాంతి పట్టుకంటే యుద్ధం పట్లనే ఆసక్తి జనింప జేయడానికి చర్యలు గైకొనాలని అధికార వర్గాలవారు కొక్కి చెబుతున్నారు.

దక్షిణ వియత్నామ్‌లో వియత్కాంగ్ దళాలు ఇప్పుడు జరుపుతున్నదాడులు మరింత పెద్ద యెత్తున జరిగేదాడులకునాందిగాతాను భావించడంలేదని జాన్సన్ అన్నారు.

దాడుల తీవ్రత గురించి ఇప్పుడే అంచనా వేయజాలమన్నారు. కాని కేసన్‌వద్ద పరిస్థితి ఇప్పటికీ ప్రమాదకరంగానే వున్నదని ఆయన అన్నారు.

అశంతోష్ ఘోష్ ఢిల్లీ పయనం

కలకత్తా, ఫిబ్రవరి 18—శాసన మండలి సభ్యుడు, కొత్తగా ఏర్పడిన భారత జాతీయ ప్రజాస్వామ్య పక్షం ఉప నాయకుడు అయిన శ్రీ అశుతోష్‌ఘోష్ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, కేంద్ర డిప్యూటీ మంత్రి శ్రీ నవాన్‌లతో చర్చలు జరిపేందుకు రేపు ఢిల్లీ వెడుతున్నారు.

శ్రీ ఘోష్ నేటి రాత్రి యు. ఎస్. ఐ. విలేకరితో మాట్లాడుతూ, పశ్చిమ బెంగాల్ రాజకీయ పరిస్థితిని గురించి, రాష్ట్రంలో పార్టీల పరిస్థితిని గురించి తాను శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ నవాన్‌లకు వివరించగలనన్నారు.

దేశ శ్రేయస్సు దృష్ట్యా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అధికారంలో కొనసాగేందుకు అనుమతించరాదని తాను వారికి నచ్చచెప్పగలనన్నారు.

సాధువుల శిబిరంపై పోలీసుల దాడి

అనుమానించబడిన ఏడుగురు బాలుర స్వాధీనం

జాంజగర్, ఫిబ్రవరి 18: జాంజగర్ జిల్లాలోని బంకోడి గ్రామంలోని "సాధువుల" శిబిరంపై పోలీసులు దాడి జరిపి, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి, నేపాల్ నుంచి అపహరించబడినట్లుగా తెలుస్తున్న ఏడుగురు బాలురను స్వాధీనం చేసుకున్నారు.

ఆ పిల్లలను జాంజగర్ ప్రధాన శ్రేణి మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచగా, వారిని ఆయన నిన్న జిల్లా అనాథ శరణాలయానికి పంపారు.

ఈ పిల్లలలో ఒకరి తండ్రి, తన కుమారుణ్ణి చూడడానికి ఆ శిబిరానికి వెళ్లగా, శిబిర నిర్వాహకులు ఆయనను అనుమతించలేదట. ఆ మీదట పోలీసులకు కబురుచేయగా "సాధువులు" వారిని ప్రతిఘటించడానికి ప్రయత్నించారని, కాని ఆ తరువాత పోలీసులను శిబిరంలోకి రానిచ్చారని తెలిసింది.

1960లో అలహాబాద్‌లో కుంభమేళ జరిగినప్పటినుంచి తాము "పాదయాత్ర" జరుపుతున్నామనీ, తమ "సంఘం" అక్కడ రిజిస్టర్ అయిందనీ "సాధువులు" అన్నట్టు తెలిసింది.

ఈ బాలురు అందరూ 11 నుంచి 15 ఏళ్ళలోపు వయస్సు కలవారు.

పురపాలక సంఘముల, నగరపాలక సంఘముల ఎలెక్ట్రికల్ ఇంజినీర్లకు గమనిక

మీరు విద్యుద్దీపములకై ఖర్చు పెట్టాలనుకొన్న డబ్బు ఎక్కువైనా లేక తక్కువైనా దానితో పూర్తి ఫలితములను పొందగలరు

ఎలాగో చూడండి:

మీ ప్రత్యేక అవసరములకు తగిన విద్యుద్దీపముల ఉపకరణములు ఎంచుకొనుటకు వీలుగా, రకరకాల ఉపకరణములను వివిధ ధరలలో ఒక్క ఫిలిప్స్ మాత్రమే అందచేయగలరు

మీ సంస్థయొక్క ప్రత్యేకమైన అవసరములకు తగినట్లు పథకము వేసి, విద్యుద్దీపము ఉపకరణములను అమర్చుకొంటే, మీరు డబ్బును ఆదాచేసుకోగలరు. ఇలా ఆదాచేసుకొనుటలో మరియు మీరు ఖర్చు చేయాలనుకొన్న డబ్బుతో ఎక్కువ ఫలితములను పొందుటకు మీకు ఫిలిప్స్ వారు సహాయపడతారు. ఎందుకంటె, ఏ అవసరములకైనా, తగిన ఉపకరణములు, వాటిని శాస్త్రీయ్యా పథకమువేసి అమర్చే పారిభాషిక పరిజ్ఞానము ఫిలిప్స్ వారికి కలదు.

అంతేకాదు. మీ శక్త్యానుసారము కొనుక్కోగలిగేలా యీ ఉపకరణములు వివిధ ధరలలో లభించేవి ఉన్నాయి. ఇవి కఠినమైన ప్రమాణములకు సరిపోయేలా మన దేశపు శీతోష్ణస్థితికి తగినట్లు ఉండేలా తయారుచేయబడినవి.

ఫిలిప్స్ ఉపకరణములతో కలిగే ప్రత్యేక లాభములు:

వాడుకలో హాయి: అమర్చుట సులభము. మరామత్తు ఖర్చులు, విడిభాగములు మార్చి పెట్టు ఖర్చులు తగ్గుతాయి. అంతేకాకుండా, వెలుగును సరిగా ప్రసారము చేయగలగుట వలన దీపపు స్తంభాలను దూరదూరముగా పెట్టవచ్చును.

గంటల పంచాంగం

శ్రీ క్లవంగనామ సం. మాఘ బహుళ, నవమి: 1968 సం. ఫిబ్రవరి 20 మంగళవారం. మంగ: నవమి: రా. 9.59, విశాఖ: రా. 12.45, వర్జం: ఉ. 7.26 మొదలు 8.56 వరకు. తె. 4.33 మొదలు 6.4 వరకు.

1968 సం. ఫిబ్రవరి 21 బుధవారం: బుధ: అష్టమి: సా. 7.59, అనూరాధ: రా. 11.29, వర్జ్యం: తె. 4.49 మొదలు 6.21 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరివర యప్రియము తన మనంబునకగు దా
హరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్.
(మహాభారతము.

శ్రీ క్లవంగనామ సం. మాఘ బహుళ, నవమి
మంగళవారం

కమ్యూనిస్టుల ఎత్తుగడలు

—:o:—

ఆంధ్రప్రదేశ్‌లో కూడా నక్సల్‌బరీ పద్ధతి చర్యలను కమ్యూనిస్టులు సాగిస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో మన్యప్రాంతంలో ఈ రకం పనులు అధికంగా జరుగుతున్నట్లు తెలియవస్తున్నది. గిరిజన నాయకులు సంతలు జరిగే ప్రాంతాలకు వచ్చి లూటీలు మొదలైనవి సాగిస్తున్నట్లు చెప్పబడుతున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బలాన్ని పరీక్షించేందుకే ఇటువంటి పనులు చేస్తున్నామని అతివాద కమ్యూనిస్టు నాయకులు ఒకరు అన్నట్లు కూడా తెలియవస్తున్నది.

ఈ రకం పనులు ఒక్క శ్రీకాకుళం జిల్లాలో మన్యప్రాంతంలోనేగాక మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట తాలూకాలోగూడా జరుగుతున్నట్లు కొందరు శాసనసభ్యులు ముఖ్యమంత్రికిచేసుకొనినిజ విజ్ఞప్తిలో పేర్కొనబడింది. అచ్చంపేట తాలూకా గ్రామాలలో కమ్యూనిస్టులు విధ్వంసక కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని, వారి చర్యలనుఅదుపులో పెట్టాలని ఈ శాసనసభ్యులు ముఖ్యమంత్రిని కోరారు. ఈ తాలూకాలో నాలుగు గ్రామాలలో పరిస్థితి మరీ దారుణంగా ఉన్నట్లు చెప్పబడుతున్నది. అందుచేత ఆ తాలూకాలో కమ్యూనిస్టుల ఈ కార్యక్రమాలను గురించి ఉన్నతాధికారులచేత నిష్పాక్షికమైన విచారణ జరిపించాలని గూడా ఈ శాసన సభ్యులు ముఖ్యమంత్రిని కోరారు.

ఇవి రాష్ట్రంలో చెదురుగా జరుగుతున్న సంఘటనలు లాగా కనిపిస్తాయి. విశాలమైన రాష్ట్రంలో ఒక లెఖ్ఖలోనికి రాక, తాపీగా వీనిని గురించి చూడవచ్చుననే అభిప్రాయానికి తావు ఇచ్చేవిగా కూడా ఉన్నాయి. కాని కమ్యూనిస్టులవారు ఏరకం వారైనా సరే—విషయంలో ఇట్లా ఉదాసీనమైన రీతిని అవలంబించి ఆలోచించేందుకు లేదు. ఒక అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీకాకుళంమన్య ప్రాంతంలో నక్సల్‌బరీ పద్ధతులు "ప్రయోగాత్మకమైనవి" మాత్రమేనని, తర్వాతి ఆ రకం చర్యలను ఆటు మధ్య ప్రదేశ్‌కు, ఇటు ఒరిస్సాకు గూడా విస్తరించడం జరుగుతుందని అన్నట్లు చెప్పబడుతున్న మాటలను ఎవ్వరూ విస్మరించరాదు; ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంతకన్నా ప్రాలుమాలరాదు.

దేశంలో ఇప్పుడు అతివాద కమ్యూనిస్టులేమి, మితవాద కమ్యూనిస్టులేమి, ప్రజా ఉద్యమాలను బలపరచడము, ప్రారంభించడము పద్ధతిగా పెట్టుకున్నాయి. ఎచ్చటన్నా మంత్రివర్గాలలో స్థానం చిక్కినచోట ఆ మంత్రివర్గాలలో కూడా ప్రజా ఉద్యమాలు, "విప్లవ" ఉద్యమాలు సాగించాలన్నది అతివాద కమ్యూనిస్టు పార్టీ విధానం అయి ఉంది. అంటే ఈ అతివాద కమ్యూనిస్టుల ఉద్యమం బాహ్యాభ్యంతర పద్ధతులు రెంటియందు సాగుతూ ఉంటుందని అర్థం. అందుచేత ఎచ్చట ఏ రకం ఉద్యమం ప్రారంభమైనా, ఆ ఉద్యమంలో వీరి పాలు ఎంత ఉంటున్నది అనే విషయంలో ప్రభుత్వం తగిన అంచనా, తగిన ఆరాలతో వ్యవహరించవలసి ఉంటుంది.

మనదేశంలోనేమి, రాష్ట్రంలోనేమి, ప్రజాస్వామ్య రాజకీయ పక్షాలు విచక్షణతో వ్యవహరించ గలుగుతూ ఉన్నట్లయితే, ఈ కమ్యూనిస్టుల వ్యవహారాన్ని గురించి ఇంతిగా ఆలోచించవలసిన అవసరం ఉండదు. కాని ఈ ప్రతిపక్షాలు ఎక్కువ పాలు అవకాశవాద ధోరణులతో వ్యవహరిస్తున్నందువల్ల, పరిస్థితి జటిలం అవుతున్నది. కమ్యూనిస్టుల పద్ధతులు సచ్చని పక్షాలు గూడా తమ అవసరాల కోసం కొన్ని కొన్ని సందర్భాలలో వారి చర్యలను, కార్యకలాపాలను చూచీ చూడనట్లు ఊరుకోవలసిన స్థితిలో పడటం జరుగుతూ వస్తున్నది.

దేశంలోను, కొంత వరకు మన రాష్ట్రంలోనుగూడా ఏరీతి ఈ విధంగానే ఉంది. అందుచేతనే కమ్యూనిస్టులు ఈ ఏరీతిని చాటు చేసుకొని ఉపయోగించుకొని తమ విధ్వంసక చర్యలను సాగిస్తూడుంటారు. ఈఉద్యమాలు పోలీసు బలంతో అణచడం ఒక పద్ధతి. కాని అదే పద్ధతికాదు. ఇప్పట ప్రజాస్వామ రాజకీయ పక్షాలమని చెప్పుకొంటున్న వారి బాధ్యత ముఖ్యంగా కాంగ్రెసు బాధ్యత అధికంగా ఉంది. ఒక వెనుకబడిన ప్రాంతం ఉన్నదంటే, అప్పట ప్రజ రెచ్చిపోవడానికి అయిన పరిస్థితులు ఏమన్నా ఉన్నాయా అని ఆలోచించాలి. ఆలోచించి, ఆ పరిస్థితులను సర్దుబాటు చెయ్యాలి. ఇప్పుడు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగాకూడా ప్రజాస్వామ్య రాజకీయపక్షాలు వ్యవహారాన్ని సర్దుబాటు చెయ్యడానికి, లేక చెయ్యించడానికి ప్రయత్నించవలసి ఉంటుంది. ఇప్పుడు ఒక అతివాద కమ్యూనిస్టునాయకుడు చెప్పినట్లు చెప్పబడుతున్న మాటలే నిజమైతే, ఈ వ్యవహారంలో ఎంతమాత్రం ప్రాలుమాలడానికి వీలు లేదు. ఈఉద్యమాన్ని ఇప్పట ప్రారంభంచేసి, క్రమంగా దానిని ఇతర రాష్ట్రాలకుగూడావిస్తరిద్దామన్న ఆలోచన ఇందులో ఉన్నట్లు వున్నదిగనుక, ఈ రాష్ట్రము, ఆ ఇతర రాష్ట్రాలుగూడా ఈ కమ్యూనిస్ట్ "నక్సల్‌బరీ" పద్ధతుల సంగతిగురించి ఆలోచించి, అందుకు తగిన ప్రతిక్రియలను తలపెట్టవలసి వుంది.

ఇప్పుడు శ్రీకాకుళం మన్యప్రాంతం ఉద్యమంలో లూటీలు జరుగుతున్నాయని, గిరిజనులలో చాలా మంది దగ్గర నాటు తుపాకులు, ఈటెలు, విల్లంబులు మొదలైన ఆయుధాలు వున్నాయని తెలుస్తున్నది. ఈ జనాన్ని అతివాద కమ్యూనిస్టులు వుపయోగించుకొంటున్నారు. వారికి ఆ పని చెయ్యడం సాధ్యం కాకుండా చెయ్యవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఎంత వున్నదో, ప్రజాస్వామ్య రాజకీయ పక్షాల మీద కూడా అంతే వున్నది.

భౌతికవాదం ప్రమాదకరం

మొరార్జీ హెచ్చరిక

బొంబాయి, ఫిబ్రవరి 18: కమ్యూనిజంకంటే భవుతిక వాదం ప్రమాదకరమైనదని ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ భావిస్తున్నారు.

యోగాభ్యాసం మీద అంతర్జాతీయ విద్వద్గోష్ఠికి శ్రీ మొరార్జీ ప్రారంభోత్సవం చేస్తూ ఈ నాడు ప్రపంచానికి భవుతిక వాదప్రమాదం హెచ్చుగా కలదని అంటూ ఇలా అన్నారు:—కమ్యూనిజం భవుతిక వాద మంతటి ప్రమాదకరమైనదికాదు. ప్రజలు కేవలం భవుతిక దృష్టిని పెంచుకొనడం వల్లనే ప్రపంచంలో కమ్యూనిజం అనేది ఏర్పడింది. ఆధ్యాత్మిక చింతన ప్రాతిపదికగా భవుతికవాదం పెంపొందితే, దానిని మానవ శ్రేయస్సుకు, సుఖసంతోషాలకు వినియోగించుకొనవచ్చు."

యోగాభ్యాసం పట్ల నమ్మకంకలవారు దానిని చవుకబాటు స్థితికి, సామాన్య మానవునికి అందుబాటుకాని దశకు తీసుకురావలదని కూడా శ్రీ మొరార్జీ హెచ్చరించారు. యోగాభ్యాసం అనేది కేవలం శరీరాన్ని బలంగా వుంచుకొనడానికి కాక, ఉద్దేశాలను, ఆవేశాలను అదుపులో వుంచుకుని, అసలు సత్యాన్ని ఆకలింపు చేసుకొనడానికి ఉద్దేశించబడినదని, మానవ సమాజాన్ని ఉన్నత పథంలో తీర్చిదిద్దడం దాని ఆశయమని కూడా శ్రీ మొరార్జీ అన్నారు.

ఎవరిమీద అదనపు భారం పడనివ్వం

భాషాసమ్యూపై నిజలింగప్ప హామీ

బెంగుళూరు, ఫిబ్రవరి 18 : కేంద్ర ప్రభుత్వ భాషావిధానం మూలంగా ఏ వర్గం ప్రజలమీద అదనపుభారం పడకుండా తాము చూడగలమని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప నేడు హామీ ఇచ్చారు.

త్రిభాషాసూత్రం అనటం విషయంలో చాలా మందికి అపోహలున్నాయనీ. దేశంలో అశాంతి నెలకొనడానికి అదే ప్రధాన కారణమనీ ఆయన చెప్పారు.

ఈ అపోహలు పోయి. ఈ సందర్భంలో జరిగినదేదో జాతి సంక్షేమం కోసమే జరిగిందన్న విషయం ప్రజలు గుర్తించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు అన్నారు.

స్థానిక ఇంజనీరింగ్ కళాశాల ధర్మకర్తలు తమను అభినందించేందుకు ఏర్పాటు చేసిన ఒక సభలో ప్రసంగిస్తూ శ్రీ నిజలింగప్ప ఈ ప్రస్తావన తెచ్చారు.

ఐక్యసంఘటనల తీరుతెను లు

నాథ్‌పాయ్ నిశిత విమర్శ

పూరీ ఫిబ్రవరి: 18— దేశంలో ప్రజాస్వామిక సామ్యవాద శక్తులు సంఘటితం కావాలనీ, ప్రజలు ఈ లక్ష్యసాధనకై పాటు పడాలని లోక్‌సభలోని పి. ఎస్. పి. వర్గం నాయకుడు శ్రీ నాథ్‌పాయ నేడు విజ్ఞప్తిచేశారు.

ప్రజాసోషలిస్టు పార్టీ ఉత్కళ విభాగం వార్షిక మహాసభ ముగింపు సమావేశంలో ప్రసంగిస్తూ, ఆయన ఈ విజ్ఞప్తి చేశారు. వివిధ రాష్ట్రాలలో ఐక్యసంఘటనలు పని చేస్తున్న తీరు తెన్నులను నిశితంగా ఏమార్చిస్తూ, ఈ సంఘటనల విధానాల నేటి అవసరాలకు అనుగుణంగా లేవన్నారు.

"ఒక్కొక్క అవును చొప్పున సోషలిజాన్ని, కమ్యూనిజాన్ని, స్వేచ్ఛా వాణిజ్యాన్ని కలిపితే ఒక పొను సోషలిజం తయారు కాదు సరిగదా, అది వినాశనం అవుతుంది" అని శ్రీ నాథ్‌పాయి వివరించారు.

బెల్లంపై విక్రయం పన్ను

ముఖ్యమంత్రి వద్దకు వర్తకుల రాయబారం

హైదరాబాదు, ఫిబ్రవరి 19:— శ్రీ భీసెట్టి అప్పారావు (పి. సి. సి. సభ్యుడు) నాయకత్వాన అనకాపల్లి వర్తక సంఘానికి చెందిన 8 మంది, ముగ్గురు శాసన సభ్యులు—కొమ్మోరు అప్పుడు దొర, నాగిరెడ్డి సత్యనారాయణ, ఎం. వి. గంగరాజు (ఎం. ఎల్. సీ) నిన్న ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిని కలుసుకుని అమ్మకం పన్ను చట్టాన్ని సవరిస్తూ ప్రతిపాదించిన శాసనాన్ని—ఇప్పటి రూపంలో— ఆమోదించినట్లయితే వర్తకులు, ముఖ్యంగా బెల్లం వర్తకులు ఎదుర్కొనవలసి వచ్చే ఇబ్బందులను వివరిస్తూ విజ్ఞాపన పత్రం అందజేశారు.

ఈ ఇబ్బందు లేమిటో పరిశీలిస్తానని ముఖ్యమంత్రి వాగ్దానం చేసినట్లు ప్రతినిధివర్గం సభ్యులు చెప్పారు.

సింహావలోకనం:

మిశ్రమప్రభుత్వాలఆవశ్యకత

కాంగ్రెసు, కాంగ్రెసుతోపాటు ప్రతిపక్షాలు మళ్ళీ ఒక మాటు ఆలోచించాలి. రాజకీయరంగంలో ఈ రెండూ ఒకదానికొకటి అంటుకోకుండా దూరంగా ఉంటున్నాయి. ఈ పరిస్థితి చేశానికి ఎటువంటి ప్రయోజనాన్ని చేకూర్చటం లేదు.

కాంగ్రెసుకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలన్నీ ఒకటిగా కూడాలన్న ఉద్దేశం క్రియలో పని చేయటం లేదని తేలింది. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో మాదిరిగా కాంగ్రెసు ప్రతిపక్షం స్థానంలో కూర్చుంటున్న సందర్భాలలో కూడా ఐక్యసంఘటనలలోని వేర్వేరు పార్టీలు ఒకదానితో ఒకటి పోట్లాడుకుని పడిపోతున్నాయి.

ఇదిలా ఉండగా బీహారు, పంజాబులలో కాంగ్రెసు, ప్రత్యామ్నాయ ప్రభుత్వాల అధికారంలోకి రావటానికి సాయపడింది. ఈ ప్రభుత్వాలలో చాలా వరకు రాజకీయంగా కలగాపులగమైపోయిన పార్టీలు ఉన్నాయి. ఈ ప్రత్యామ్నాయ ప్రభుత్వాలకు న్యాయముద్రలోపిస్తున్నది. ఇటీవల పశ్చిమ బెంగాల్ అనుభవం నిరూపించిన విధంగా కాంగ్రెసు ఇటువంటి తునకలతో చేరి మిశ్రమ ప్రభుత్వంగా అధికారంలోకి వచ్చినప్పుడు కూడా పరిస్థితి నిమంత మెరుగు అవటంలేదు. ఇటువంటి ఏర్పాట్లు జరిగినప్పుడు తమ తమ పార్టీలవట్ల విదేయతను తగ్గించుకుంటేనే లాభం. అది పార్టీ వ్యవస్థను మొదలంట దెబ్బ తీస్తుంది. రాజకీయ రంగంలోని అస్థిరతను పెంచు తుంది.

పశ్చిమబెంగాల్‌లో ప్రభుత్వం పతనమయే చివరి దశలో ఉన్నటు కనబడుతున్నది. బీహారులో ఏర్పాటైన ప్రభుత్వం, ఐక్య సంఘటనను విడిచిపెట్టి వచ్చినవారికి ఎంతో ఉదారంగా పదవులను పంచిపెట్టినప్పటికీ,మొదటనుంచీ పటు లేని వ్యవహారంగానే ఉన్నది. పంజాబ్‌లో శ్రీ లక్ష్మణ్‌సింగ్ గిల్ పరిస్థితి కొంత వెరుగ్గా ఉన్నది. ఆయన కొద్దిమాసాలు నిలబడవచ్చును. అంతకు మించి ఆయన చాలా రోజులు ఉండరు. సంత్‌ఫతేసింగ్ ఆయనపై బలమైన ఎదురు దాడిని ప్రారంభించారు. ఎవరెవరికి ఏయే ఆశలు ఉన్నాయో వాటిని తీర్చి శ్రీ గిల్ కొంత బలాన్ని సంపాదించగల్గారు. కాని సంత్‌ఫతేసింగ్ దాడితో ఆయన సంపాదించిన బలం కాస్తా క్షీణించి పోతుంది.

ఐక్య సంఘటనలు పడిపోతున్నాయి. వాటి స్థానంలో కాంగ్రెసు నమోయంతో అధికారానికి వస్తున్న ప్రత్యామ్నాయ ప్రభుత్వాలు కూడా విఫలం అవుతున్నాయి. అందువల్ల ఇప్పుడు, ఎన్నికల అనంతరం భారత రాజకీయ రంగంలో ఉన్న వాస్తవికతకు అనుగుణంగా కొత్త పరిష్కారాన్ని సాధించటానికి అన్వేషణ ప్రారంభంకావాలి. ఈ వాస్తవికతలను దాటుకు పోయే పరిస్థితి ఏర్పడకుండా కొన్ని అంశాలను గుర్తుకు తేవటం మంచిది. దేశప్రజల వోట్లలో కాంగ్రెసుకు సలభై శాతం వోట్లు పడ్డాయి. మిగతా పక్షాలన్నిటికన్నా కాంగ్రెసుకు దగ్గరలో వచ్చిన జనసంఘంకు 9.32 శాతం వోట్లు వచ్చాయి. మరో విషయం ఏమిటంటే ఇండిపెండెంట్లు ప్రతిపక్షాలన్నిటి కన్నా మంచి విజయాన్ని సాధించారు. ఈ విషయాన్ని ప్రతిపక్షాలు గుర్తించుకోవాలి.

కాంగ్రెసు ప్రతిపక్షాల మధ్య ఉన్న ఈ తేడా భవిష్యత్తులో తగ్గిపోవచ్చును. కాని వాస్తవిక దృష్టితో లెక్కకట్టి చూస్తే ఒకటి, రెండు రాష్ట్రాలలో మినహా మరెక్కడా కనుచూపు మేరలో ఏ ఇతర పార్టీ కాంగ్రెసుకు బాగా దగ్గరలోకి రాలేదని స్పష్టం అవుతుంది. ఆ ఒకటి రెండు సందర్భాలలో కూడా కాంగ్రెసు స్థానాన్ని జాతీయ స్థాయిలో ఒకటి ఆక్రమించటంకన్నా, 1967లో మద్రాసులో మాదిరిగా ప్రాంతీయ పార్టీయే ఆక్రమించవచ్చును. ప్రాంతీయ పార్టీ యొక్క పలుకుబడి స్థానికమైనది. లేదా ఒక వర్గానికి మాత్రమే పరిమితమై ఉంటుంది. అందువల్ల అటువంటి పార్టీ కాంగ్రెసుకు గట్టి సవాలుగా ఉండలేదు. ఉదాహరణకు కేరళలో అతివాద కమ్యూనిస్టుల పలుకుబడి అంతా మలబారులో ఉన్నది. బీహారులో ఎస్. ఎస్.పి. కొన్ని కుల వర్గాల తరఫున పని చేస్తున్నది. పంజాబులో జనసంఘం చాలా వరకు నగర నిరసన పార్టీగా పని చేస్తున్నది.

జాతీయ స్థాయిలో ప్రతిపక్షాలు ఎంత బలహీనంగా ఉన్నాయో కొట్టవచ్చినట్టు కనిపిస్తున్నది. దక్షిణాది రాష్ట్రాల శాసన సభలో జనసంఘ సభ్యులు ఇంచుమించు ఒక్కరు కూడా లేరు. ఎస్. ఎస్. పి. కమ్యూనిస్టుల విషయంలో కూడా పరిస్థితి ఇలాగే ఉన్నది. స్వతంత్ర పార్టీ పలుకుబడి (మాజీ సంస్థానాదీశులు ఇస్తున్న బ్రహ్మాండమైన మద్దతును లెక్కలోకి తీసుకోకుండా ఉంటే) గుజరాత్‌కు మాత్రమే పరిమితమై ఉన్నది. ఈ పరిస్థితులలో కాంగ్రెసు అధికారాన్ని సవాలు చేసే విజయాన్ని సాధించడం సాధ్యం కాదు. మితవాద పక్షాలు కాని అతివాద పక్షాలు కాని ఒకే తడవ పార్టీలు ఏకమైనా కూడా ఇది సాధ్యం కాదు.

స్వర్గీయ డాక్టర్ లోహియా ఈ విషయాన్ని తగినంత స్పష్టంగా చూడగల్గారు. కాంగ్రెసుకు ఎదురుగా ప్రతిపక్షాలన్నీ ఒకటిగా కూడినా ఆ సమైక్యత కలకాలం నిలబడదని ఆయనకు నిస్సందేహంగా తెలుసును. అయితే కాంగ్రెసునుం అధికారంలో నుండి దించివేస్తే అదే కాంగ్రెసును వీలదీస్తుందని, దానిలో కాంగ్రెసు రాజకీయమైన ఒప్పందాలు చేసుకునే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభిస్తుందని ఆయన ఆశించి ఉండవచ్చును. కాని ఇలా జరుగలేదు. హర్యానా, యు. పి., మధ్యప్రదేశ్‌లలో కాంగ్రెసు అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెసు అనైక్యత వల్ల దెబ్బతిన్నది. కాని పశ్చిమ బెంగాల్ లేక బీహారులో అంత ఎక్కువగా కాదు. కష్టకాలంలో కాంగ్రెసు సమైక్యతను చూపించింది. డాక్టర్ లోహియా వారసులు ఆలోచించాల్సిన విషయం ఇది.

కాంగ్రెసు సమైక్యంలోని మరో అంశం ఏమిటంటే కాంగ్రెసు ఏకాభిప్రాయాన్ని తీసుకురావటానికి విడువకుండా మార్గాలను వెదుకుతున్నది. కాంగ్రెసు దేశంలోని అన్ని ప్రాంతాలలో వ్యాపించి వున్నది. అందువల్ల కాంగ్రెసు ప్రాంతీయ శక్తులను దారికి తీసుకురాగలదని ఆశించవచ్చును. ఈ కారణంగానే కాంగ్రెసు భాషా సమస్యపై ఒక ఒప్పందాన్ని కుదర్చటానికి కృషి చేస్తున్నది. ఇంత కన్నా సంతూప్తిని కల్గించే విషయం ఒకటి ఉన్నది. అది కేంద్రం—రాష్ట్రాల సంబంధాలను పునఃరూపొందించాలన్న కోర్కెక. శ్రీ నిజలింగప్ప మద్దతు యిస్తున్నారు డి. యం. కె. వంటి ప్రాంతీయ పార్టీలు లేక అతివాదకమ్యూనిస్టులు కోరుతున్న కోర్కెలను ఆయన ప్రతిధ్వనింప చేస్తున్నారు. కాంగ్రెసు వర్గాల తన ప్రత్యర్థుల లక్ష్యాలను తానే చేపడుతున్నట్టు మనకు కనబడుతూనే వున్నది.

మరో విషయం కూడా ఇంతటి కుతూహాలాన్ని కలిగిస్తున్నది. అది కాంగ్రెసులోని అతివాద, మితవాద వర్గాలమధ్య నడుస్తున్న సిద్ధాంత సంబంధమైన పోరాటాన్ని కాంగ్రెసు సర్దుబాటు చేస్తున్న పద్ధతి. ఎన్నికలలో ఘోరమైన పరాజయం లభించటంతో కాంగ్రెసు బాగా ఆత్మపరిశోధన కావించుకుని ఒకదశాంశ కార్యక్రమాన్ని చేపట్టింది. కాంగ్రెసు వైఖరి కటినంగా మారటానికి ఆ కార్యక్రమం ప్రారంభం అన్నట్లు కనబడింది. కాని పైవారు ప్రదర్శించిన తీవ్రవాదం పుంజుకోలేకపోయింది. పీమ్మట కాంగ్రెసువర్గాలలో కలహం రేగటం, హైదరాబాదులో కొత్త కార్యవర్గం ఎన్నికలపై నాయకులు ఒక ఒప్పందానికి రావటం జరిగాయి. ఫలితంగా ఇటువంటి మార్పు నిరోధించబడింది. దీనితో కాంగ్రెసు ఇదివరకు ఎక్కడ వున్నదో తిరిగి అక్కడికే వచ్చింది ఈ అనుభవాన్ని బట్టి చూస్తే సదూర భవిష్యత్తులో, సిద్ధాంత సంబంధమైన పోట్లాటలు కాంగ్రెసును చీలదీసే అవకాశం అంతగా ఉన్నట్లు కనబడదు.

* * *

కాంగ్రెసు స్థిరంగా నిలబడి ఉంటుంది. వేరొకవంక ప్రతిపక్షాలు ఎటుత్పం లేకుండా ఉంటున్నాయి. దీనివల ఎటువంటి పరిస్థితి ఏర్పడుతుంది? పూనిక వహించాల్సింది కాంగ్రేసే అని మనకు తెలుసు. ఒక్క మూడు రాష్ట్రాలలోతప్ప—అవి మద్రాసు, కేరళ, ఒరిస్సాలు—మిగతా రాష్ట్ర శాసనసభ లన్నిటిలో కాంగ్రెసు అన్నిటికన్నా పెద్ద పార్టీ అనే విషయాన్ని తన పత్రాలలో పేర్కొనటం కాంగ్రెసు ఎప్పుడూ మరచిపోదు. ప్రారంభంలో, తనకు వెనుకటిదాని రాష్ట్రాలలో కాంగ్రెసు అధికారం నుండి తప్పుకున్నది— యు.పి., రాజస్థాన్‌లో కాంగ్రెసు అలా చేయ లేదు కాని ఇప్పుడు ఐక్యసంఘటన ప్రభుత్వాలు అస్తవ్యస్తంగా ఉండటం వల్ల ఎక్కడైతే తిరిగి తాను అధికారంలోకి రావటాని వీలు లుగుతున్నదో అక్కడ తిరిగి అధికారాన్ని లాక్కోవటానికి కాంగ్రెసు కంకణం కట్టుకున్నది.

భారత రాజకీయ వ్యవస్థలో సుస్థిరత ఏర్పడటాని దోహదం యిచ్చే పక్షంలో టువంటి ప్రయత్నాలక అభ్యంతరం చెప్పాల్సిన పనిలేదు. కాని మిగతా ప్రత్యర్థులు ఒంటిగా కాని సమిష్టిగా కాని స్థిరంగా నిలబడగల ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేని రాష్ట్రాలలో సువ్యవస్థీకరింపబడిన పార్టీలతో కాంగ్రెసు ఒప్పందాని రానంత కాలం ఈ సుస్థిరత ఏర్పడదు. ఈ మార్గంలో సుస్థిరతను చేరుకోవటం ఉభయపక్షాలలో ఏ పక్షానికి బొత్తిగా సంతుష్టి లేదు. దీర్ఘకాలిక ప్రయోజనాలను ఆశిస్తూ వుండగా, స్వల్పకాలం తమ ఆశలను అణచుకోవటం ఉభయపక్షాలకు సాధ్యంకాదని దీనివల్ల తెలుస్తున్నది.

పార్లమెంటులోని పి ఎస్. పి. నాయకుడు శ్రీ సురేంద్రనాథ్ ద్వివేది వంటి ప్రతిపక్షానికి చెందిన వ్యక్తి ప్రస్తుతం ఉన్న అస్థిరతను తొలగించాలంటే 'ప్రజాస్వామ్య, సామ్యవాద శక్తులను సమన్వయ పరచటమే' మార్గం అని భావిస్తున్నారు. ఈ కార్యం చివరకు రాజకీయ రంగాన్ని పోల్చుకోగల మూడు భాగాలుగా విభజిస్తుందని, కమ్యూనిస్టులు ఒక కొసన, మితవాదులు మరొక కొసన, మధ్యలో సోషలిస్టులు ఉంటారని ఆయన ఆశిస్తున్నారు.

శ్రీ ద్వివేది ఈ విభాగాలను గురించి ఎక్కువగా పట్టించుకోవటంలేదు. రాష్ట్ర రాజకీయాల దృష్టితో చూస్తే వాటికి ఏమంత అర్థంలేదు. కాని కాంగ్రెసు మధ్యేమార్గంలో మరీ లోతుగా దిగబడి పోతుందని, ఆ స్థితిలో దానిని వడగొట్టడం సాధ్యం అని ఆయనకు అనిపిస్తున్నది. అయితే కాంగ్రెసు మధ్యే మార్గాన్ని విడిచిపెట్టి మితవాదుల వైపుకు వళ్ళుతుందని ఆయన వూహిస్తున్నారు. కాని కాంగ్రెసు పక్షం ఇందుకు సిద్ధంగా ఉన్నట్టు కనబడదు. అందువల్ల శ్రీ ద్వివేది కలలుకంటున్న మూడు భాగాల విభజన జరగదు.

ఏ విధంగా చూసినా ఇటువంటి విభజనకు దీర్ఘకాలం పడుతుంది. అంతకాలం వరకు దేశం కాచుకుని వుండలేదు. ఎప్పటికప్పుడు ఎక్కడికక్కడ దేశానికి సుస్థిరత కావాలి. 1967 వోటింగు పద్ధతిలో కనబడ్డ విడ్డూరాలను సరిదిద్దటానికి పధ్యంతర ఎన్నికలు సాయపడవచ్చునని ప్రజలు వాదిస్తున్నారు. కాని ప్రస్తుతానికి ఈ ఆశ ఎంతో దూరంలో ఉన్నట్టు కనబడుతున్నది. హర్యాణాలో 'మే' లో పోలింగు జరుగుతుంది. ఈ పోలింగ్ మనకు కొన్ని పాటాలను బోధించవచ్చును. ఆ పాటాలకు లోబడి, కాంగ్రెసేతర పక్షాలకు వోటుచేసే వారి నిర్ణయాలు ఇంకా ఖచ్చితమైన ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పడటానికి వీలులేనంత వీలిపోయి వున్నట్టు కనబడుతుంది. పశ్చిమబెంగాల్ ఇందుకు మినహాయింపు కావచ్చునని అంటున్నారు. అలా జరిగేపక్షంలో అది కాంగ్రెసు పొరపాటు వల్ల, ఐక్యసంఘటన సమైక్యం కావటం వల్ల జరుగుతుంది.

ఈ గందరగోళం కొనసాగే అవకాశం ఉన్నది. ఇది ఎంతో నిరాశను గొలుపుతున్నది. పార్లమెంటు బడ్జెటు సమావేశాలు ప్రారంభించే వేళ ఈ విషయం పార్లమెంటులోని అన్ని పార్టీల వారి మనస్సులలో ఎక్కువగా వోటు చేసుకుంటున్నది. అయినప్పటికీ ప్రతిపక్ష వర్గాలలో ఏ ఒక్కటీ కూడా కాంగ్రెసుతో చేతులు కలపటం అనేమాటను వూహించనైనా వూహించలేక పోతున్నది. ప్రజలు కాంగ్రెసును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, అందువల్ల కాంగ్రెసుతో చేతులు కలిపితే ప్రయోజనం ఏమీ ఉండదని ప్రతిపక్ష వర్గాలవారి ఉద్దేశ్యం కాబోలు. కాస్త చిన్న పార్టీలు కూడా, ఉదాహరణకు జాతీయ స్థాయిలో పి. ఎస్. పి, రాష్ట్ర స్థాయిలో ఫార్వర్డ్ బ్లాకు, కాంగ్రెసుతో కలిస్తే తమ ప్రత్యేకతను కోల్పోతామని భయపడుతున్నాయి.

కాంగ్రెసు కూడా ఇరకాటంలో పడింది. కేంద్రంలో కాంగ్రెసు అధికారాన్ని గుత్తకు తీసుకున్నది. ఆ స్థితిలో కాంగ్రెసు రాష్ట్ర స్థాయిలో ఇతర పార్టీలతో చేరడానికి పూనుకుంటే తప్పకుండా కొన్ని ఇబ్బందులు వచ్చి పడతాయి. అయినప్పటికీ రాష్ట్ర కాంగ్రెసు నాయకులు తమంతట తాము ప్రాథమిక చర్యలను తీసుకున్నారు. బీహారు కాంగ్రెసులోని ఒకవర్గం జనసంఘంతో చెలిమికట్టింది. మరో వర్గం బి. కె. డి, తదితర పార్టీలలో చేరిన కాంగ్రెసు తిరుగుబాటుదార్లను, ఐక్య సంఘటన నాయకుడు శ్రీ మహామాయ ప్రసాద్‌తో సహా, తమ వైపుకు తిప్పుకోవటానికి ప్రయత్నించింది. పశ్చిమ బెంగాల్లో ఇటువంటివేకాని ఇంతకన్నా బాగా ఏర్పాటు చేయబడిన ప్రయత్నాలుజరుగుతున్నాయి. పంజాబులో కాంగ్రెసు సంత్‌తో చేతులు కలుపుతుందనే ఆశ పార్టీ పార్లమెంటరీ వర్గంలో బలంగా ఉన్నది. కాని ఈ ప్రయత్నాలలో ఏ ఒక్కదానికి అధిష్ఠాన వర్గం వారి మద్దతు అంతగా లేదు.

కేంద్ర నాయకుల అనాసక్తికి రెండు కారణాలు ఉన్నాయి. ఇతర పార్టీలను కలుపుకుని రావటానికి ప్రయత్నిస్తే పార్టీ ఇంతవరకు పరిష్కరించలేకపోయిన సిద్ధాంత సంబంధమైన సమస్యలు తలెత్తుతాయి. శ్రీ ఎస్. కె. పాటిల్ అందుకు సిద్ధపడవచ్చును కాని, ఇతరవర్గ నాయకులు అందుకు సిద్ధంగా లేదు. రాష్ట్ర స్థాయిలో స్థానిక పార్టీలతో సర్దుబాట్లు చేసుకొనటానికి, ఉదాహరణకు పంజాబులో సంత్‌తో కలవటానికి, ఈ పెద్ద సమస్య ఆటంకంగా నిలబడాల్సిన అవసరంలేదు. కాని కాంగ్రెసు వర్గాలు ఉమ్మడి కార్యాచరణ మార్గంపై అంగీకారానికి రాలేక పోయినందున ఇదే అడ్డుగా నిలబడిపోయిందట.

ఈ బేధాభిప్రాయాలు జాతీయ స్థాయిలోని అత్యున్నత వర్గాల వారివరకు విస్తరించుకొని వున్నాయి. శ్రీ అతుల్ ప్రదర్శించిన తిరుగుబాటు కొంతమంది కేంద్ర నాయకులు వాటుమాటుగా సానుభూతిని చూపించకుండా వుండివుంటే ప్రస్తుత పరిమాణాన్ని చేరుకుని వుండేది కాదు. ఈ రహస్యం అందరికీ తెలిసిందే. బీహారులో శ్రీ కె. బి. సహాయ నాయకత్వంలోని తిరుగుబాటు ఇంచుమించు శ్రీమతిగాంధీ ఆశీస్సులకు విరుద్ధంగానే జరుపబడింది. శ్రీ సహాయ అన్ని పార్టీలలోని తిరుగుబాటుదార్లనుండి మిత్రులను ఎన్నుకొనటం ఆమెకు నచ్చ

శ్రీకాకుళం ఏజెన్సీలో నక్సల్ బరీ

(1 వ పేజీ తరువాయి)

దర్యాప్తు జరిపారు. అక్కడ పరిస్థితి శాంతంగా ఉపయోగించి అణచివేయవలసినంత తీవ్రంగా ఉన్నదన్నారు.

"పరిస్థితిని అదుపులోకితీసుకోవడంలోమేము ఇంకో ఆరునెలలు ఆలస్యంచేసి వున్నట్లయితే, ఈప్రాంతం మనకు దక్కకుండా పోయేదని ఒక సీనియర్ అధికారి చెప్పారు.

గిరిజన ప్రాంతంలో తిరుగుబాట్లను నిర్వహిస్తున్న వారిలో ఉపాధ్యాయుడు వున్నట్లు తెలిసిందితమూడునెలలుగా బెయిలుకు వీలులేని అరెస్టు వారెంటు ఈయనపై జారీ అయివున్నట్లు, తెలుస్తోంది.

గిరిజన ప్రాంతాలలో నైదాస ప్రాంతవాసులు క్రింద వున్న భూములు 1:100 ఎకరాల నిష్పత్తిలో వున్నాయి. ఒక్కొక్క నైదాసు ప్రాంతం భూస్వామి క్రింద కనీసం 80 ఎకరాలభూమి వున్నది.

మొన్న జనవరి 31 న పాకొండతాలూకాలోని మర్రిపాడు సంతవద్ద వస్త్ర ఎగవేత ఉద్యమాన్ని ప్రారంభించారు. యిలాంటి ప్రాంతాలలో కాంట్రాక్టర్లు రుసుములను వసూలు చేస్తారు. ఈ రుసుములను చెల్లించవద్దని గిరిజనులను ప్రోత్సహించడం జరిగింది. ఫిబ్రవరి 6వ తేదీన కేదారపురం గ్రామాన్ని లాటీచేయడానికి ప్రయత్నం జరిగింది. అధికారులు లొప్పుడు పార్వతీపురంలో ఒక నెలపాటు, పాలకొండలలో రెండు నెలలపాటు 144వ సెక్షనును జారీచేశారు.

ఆంధ్రప్రదేశ్ గిరిజన ఆర్థిక సహాయ సంస్థ కార్యాలయాన్ని కీతంపేటనుంచి పాలకొండకు తరలించారు. దీనిని లూటీ చేయడానికి ప్రయత్నం జరిగినందువల్ల ఈ తరలింపు సంభవించింది. జిల్లాలో శాంతి, భద్రతల పరిస్థితి అధికారుల చేతుల్లోనే వున్నది. పరిస్థితిని అదుపులో పెట్టడానికి మరిత బలగంఅవసరమంటున్నారు. ఇందుకోసంప్రత్యేక విభాగం యేర్పాటు చేయవలసి వచ్చింది.

కోటప్పకొండ యాత్రికులకు టీకాలు

గుంటూరు, ఫిబ్రవరి 19: ఫిబ్రవరి 26న కోటప్పకొండవద్ద జరిగే శివరాత్రి ఉత్సవానికి వెళ్లేయాత్రికులు ముందుగానే టీకాలు వేయించుకుని సర్టిఫికేట్ పొంది ఆ సర్టిఫికేటును వైద్య ఆరోగ్య అధికారులు కోరినపుడు చూపవలసిందిగా గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి శ్రీ ఎస్. గోవిందరాజులు ప్రకటిస్తున్నారు. నరసరావుపేట తాలూకాలో మశూచి వ్యాపించి వున్నందున టీకాలు వేయించుకోవాల్సిన అవసరాన్ని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

రావల్పిండి, ఫిబ్రవరి 17: మహమ్మద్ ప్రవక్త పూర్వీకత్వాన్ని ముస్లిం ధర్మశాస్త్రం గురించి తెలియకుండా ప్రచురించినందుకు అమెరికాక్రైస్తవ సైన్స్ కాలేజ్ పాకిస్తాన్‌లోని విద్యార్థులకు క్షమాపణ చెప్పుకొన్నది.

ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం

రాష్ట్ర కాంగ్రెస్ వర్గాల ఆశాభావం

లక్నో, ఫిబ్రవరి 19: ఉత్తరప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలమన్న ఆశాభావంతో ఇక్కడి కాంగ్రెస్ వర్గాలున్నాయి.

పార్టీ ప్రతినిధి ఒకరు విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రంలో సుస్థిరమైన ప్రభుత్వాన్ని కాంగ్రెస్ వాంఛిస్తున్నదని, పార్టీ ఈ విషయంలో తొందరపడదని అన్నారు. సంయుక్తదళ్ కొత్తనాయకుని ఎన్నుకొనడంలో విఫలమైన తర్వాతనే పార్టీ రంగంలో ప్రవేశం కాగలదని ఆయన చెప్పారు.

సంయుక్త విధాయకదళ్ నేను కొత్త నాయకుని ఎన్నుకొనడంలో విఫలమైనట్లయితే మధ్యంతరపు ఎన్నికలు జరపవలసిందిగా శ్రీ చరణ్‌సింగ్ తన రాజీనామాపత్రంలో గవర్నరును కోరారు.

కాంగ్రెసు వ్యూహం ఈవేళ సాయంకాలం శాసనసభాపక్షం ఆనంతరం స్పష్టపడుతుంది.

కాంగ్రెస్ శిబిరంలో నిన్న ముమ్మరంగా ప్రచారాలు జరిగాయి. వారణాసి నుంచి తిరిగి వచ్చిన పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ త్రిపాఠీ పెక్కుమంది కాంగ్రెస్ ఖ్యులు కలుసుకొన్నారు.

కాంగ్రెస్ శాసనసభాపక్షం ప్రధాన సచేతక్ శ్రీ బనారసీ దాస్ కూడా త్రిపాఠీని కలుసుకుని రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితిని గురించి వివరించారు.

ఇదిలావుండగా సంయుక్త విధాయకదళ్‌లోనే వుండిపోవాలని మితవాద కమ్యూనిస్టు పార్టీ నిర్ణయించింది. అయితే జనసంఘం, స్వతంత్ర పార్టీలకు భాగస్వామ్యం వుకటే ప్రభుత్వంలో తాము ప్రాతినిధ్యం వహించాదని ఆ పార్టీ నిర్ణయించినట్లు తెలుస్తోంది. సంయుక్తవిధాయక్‌దళ్ సమన్వయసంఘంనిన్న సమావేశమైంది. విధానసభలో మెజారిటీవట్ల కొత్తనాయకుని ఎన్నుకునే స్తోమతువట్ల సంఘం విశ్వాసాన్ని తిరిగివ్యక్తం చేసింది.

విజయవాడ, ఫిబ్రవరి 19:— విజయవాడ టవున్ పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ ఆర్. రంగయ్య నిన్న 5 టవున్ పోలీస్ స్టేషన్ సబిన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. పట్టాభిరామిరెడ్డి, ఆయన సిబ్బంది సహాయంతో గాంధి నగరంలో ఒక జూద గృహంపై దాడి జరిపి 7 గురు వ్యక్తులను అరెస్టు చేశారు. వారు అక్కడ 352 రూపాయిలు రొక్కాన్ని, జూద సామగ్రిని కూడా స్వాధినపర్చుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ జనాభా

హైదరాబాద్, ఫిబ్రవరి 19: ఆంధ్రప్రదేశ్ జనాభా ఏటా పెరుగుతున్నది. 1961 జనాభా లెఖ్ఖల ప్రకారం ఆంధ్రప్రదేశ్ జనాభా 359,83,447 ఉంది. అంటే 51 జనాభా లెఖ్ఖలమీద 15.7% పెరిగిందన్నమాట. ఇప్పుడు జనాభా అభివృద్ధి 19.30 శాతం.

1966 సంవత్సరంలో మధ్యంతరపు జనాభా లెఖ్ఖల ప్రకారం దక్షిణాది మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాలకన్నా ఆంధ్రప్రదేశ్ జనాభాయే ఎక్కువని తేలింది. 1966 లో రాష్ట్రం జనాభా39,880వేలు

ఒరిస్సా శాసన సభనుంచి వాకౌట్

భువనేశ్వర్, ఫిబ్రవరి 19: గవర్నర్ దా: ఎస్. ఎస్. అన్సారీ శాసన సభ సమావేశాన్ని ప్రారంభిస్తూ తమ ప్రసంగాన్ని ఇంగ్లీషులో చదివినందుకు నిరసనగా కమ్యూనిస్టు, ఎస్. ఎస్. పి. సభ్యులు ఇవ్వాళ శాసన సభనుంచి వెళ్ళిపోయారు.

గవర్నర్ ప్రసంగాన్ని పూర్తిగా ఒరియాలో హిందీలో, లేదా ఇంకే భారతీయ భాషలోనైనా చదవాలని వారు పట్టుబట్టారు.

68 69 రైల్వే బడ్జెట్: ఛార్జీల హెచ్చింపు

(1 వ పేజీ తరువాయి)

ఎనిమిదికోట్ల రూపాయలు ఆదాయంవస్తుంది. ప్రయాణీకుల సౌకర్యాలపై ఈ మొత్తాన్ని వెచ్చిస్తారు.

పార్సిళ్ళు, లగ్గేజిమీద సర్చార్జిని పది శాతం వరకు పెంచారు. వార్తాపత్రికలు, పాలు, కాయకూరలను యిందులో నుంచి మినహాయించారు. ఈ హెచ్చింపువల్ల అదనంగా 250 లక్షల రూపాయలు ఆదాయం వస్తుంది.

సంవత్సరాంతానికి కోటి రూపాయల నామమాత్రపు మిగులుతో 28 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చే విధంగా ప్రయాణీకుల ఛార్జీలను, సరకుల రవాణా రేట్లను పెంచుతూ రైల్వే మంత్రి 1968—69 రైల్వే బడ్జెట్‌ను నేడు పార్లమెంటుకు సమర్పించారు.

ఈసారి పంటలు పుష్కలంగా పండే కారణంగా ప్రయాణీకుల రద్దీ 3.2 శాతం పెరగగలదంటున్నారు. దీనివల్ల 263 కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది అంటే 1967—68 సవరించిన అంచనాల మొత్తంకంటే 13కోట్ల రూపాయలు ఎక్కువ వస్తుంది.

సరకుల రవాణా పరిమాణం 60 నుంచి 70 క్షం టన్నుల వరకు పెరుగుతుందని ఆశిస్తున్నారు. దీనివల్ల 545 కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. అంటే 1967 — 68 సవరించిన అంచనాల మొత్తంకంటే 21 కోట్ల రూపాయలు ఎక్కువ వస్తుంది.

సాధారణ నిర్వహణ వ్యయం రూ. 614 కోట్లుగా పుంజగలదని భావిస్తున్నారు. అంటే ప్రస్తుత సంవత్సరం సవరించిన అంచనాల మొత్తంకంటే ఇది 24.27 కోట్ల రూపాయలు ఎక్కువ. వార్షిక ఇంక్రిమెంట్లకోసం 5కోట్ల రూపాయలను, కరువుభత్యం కోసం 6.5 కోట్ల రూపాయలను, బొగ్గు, డీజిల్ ఆయిల్, విద్యుచ్ఛక్తి మొదలైన వాటి కోసం 3.5 కోట్లరూపాయలను అదనంగా కేటాయించారు.

తరుగుదల నిధికి 100 కోట్ల రూపాయలను, పెన్షన్ నిధికి 10 కోట్ల రూపాయలను కేటాయించదలచారు.

1968—6 లో నికరాదాయం 153 కోట్ల రూపాయలుగా అంచనా వేశారు ఇందులో 152 కోట్ల రూపాయలను సాధారణ రెవిన్యూకు డివిడెండుగా చెల్లిస్తారు. ఒక కోటిరూపాయలు మిగిలిపుంటుంది.

ప్రస్తుత సంవత్సరపు లోటును భర్తీ చేయగా రిజర్వు నిధిలో 21 కోట్ల రూపాయలు మాత్రమే వుంటాయని శ్రీపూనాచా తెలియజేశారు.

ఆర్థిక వ్యవస్థ పురోగమించగలదన్న ఆశాభావంతో అదనపు రవాణా 60 నుంచి 70 లక్షల టన్నుల వరకు వుంటుందని భావిస్తున్నామని, మన అంచనాలు తప్పబోవని ఆయన అన్నారు.

ఈ యేడాది పుష్కలంగా పండే పంటల ప్రభావం దేశన వ్యయంపై వుంటుందని, దీనితో కరవు భత్యం పెంపుదల సమస్య సుందకపోవచ్చునని ఆయన చెప్పారు.

వార్షి ఇంక్రిమెంట్లకోసం సాలీనా అయిదు కోట్ల రూపాయలు, డివిడెండ్‌కోసం 11కోట్ల రూపాయలు చెల్లించే భారాన్ని తప్పించజాలమన్నారు.

నిర్వహణ వ్యయం 22.53 కోట్ల రూపాయలు ఎక్కువగా వుండవచ్చునని ఆయన చెప్పారు. ఇందులో ఎక్కువ భాగం డి. ఎ. బి (రూ 10.62 కోట్లు) అదనపు ఇంధనం ఖర్చు (రు 8.26 కోట్లు) పోరుంది.

1966—67 సంవత్సరానికి లోటు 22.59 కోట్ల రూపాయలు పుంజగలదని అప్పుడు అంచనావేశారు. బడ్జెట్‌లో ఈ లోటును రెండుకోట్లుగా చూపించారు.

ఈ యేడాది ఆదాయం చెప్పేసరకుం రవాణా పరిమాణం గత యేడాది పరిమాణమైన 1642 లక్షల టన్నుల కంటే పదిలక్షల టన్నులు తక్కువగా పుండగలదనుకొంటున్నారు.

సవరించబడిన అంచనాలో తదనుగుణంగా సరకుల రవాణా ఆదాయాన్ని 17 కోట్ల రూపాయలు తగ్గించారు. అసలు ఆదాయం 526 కోట్ల రూపాయలుగా చేశారు.

ప్రయాణికుల చార్జీల ద్వారా వచ్చే ఆదాయం బడ్జెట్ అంచనాలో పేర్కొన్నట్లుగానే సవరించిన అంచనాలో కూడా 255.25 కోట్ల రూపాయలుగా వుంది. ప్రయాణికులరద్దీ ఆశించినదానికంటే కొద్దిగా పెరిగినప్పటికీ, తత్ఫలితంగా వచ్చే అదనపు ఆదాయం, మూడవ తరగతి చార్జీల సరుదుబాటు ప్రతిపాదనలో తగ్గింపువల్ల సంభవించే లోటును పూడ్చడానికి సరిపోతుంది.

క్షీణంగావున్న ఆదాయం పరిస్థితి దృష్ట్యా తరుగుదల నిధి విరాళాన్ని 105 కోట్ల రూపాయల నుంచి 95 కోట్ల రూపాయలకు తగ్గించాలని ప్రతిపాదించారు.

రైల్వే పెన్షన్ నిధికి యిచ్చే విరాళం మొత్తాన్ని కూడా 15 కోట్ల రూపాయల నుంచి 10 కోట్ల రూపాయలకు తగ్గించదలిచారు. అలా చేసినప్పటికీ, ఈ యేడాదిలో పెన్షన్ నిధికి రూ 8.65 కోట్ల రూపాయలు నికరంగా చేరగలవు.

భారతీయ రైల్వేల ఆర్థిక వ్యవస్థ పటిష్ఠంగానే ఉన్నదని శ్రీపూనాచా చెప్పారు. గత ఏడాదిలోటు, ఈ ఏడాది లోటు నిర్వహణకు సంబంధించిన లోటు కాదని ఆయన అన్నారు.

నిర్వహణ వ్యయాలను రైల్వేలు భరించాయని, డివిడెండ్ చెల్లింపులలో లోటు జరగలేదని ఆయన చెప్పారు.

రైల్వేలు గత 16 సంవత్సరాలలో భారాదారుల ఛార్జీలను వీలయినంత తక్కువలో వుంచడం జరుగుతోందని ఇది గర్వించదగిన విషయమని ఆయన అన్నారు.

1951—52 నుంచి 1967—68 వరకు గల కాలంలో సరాసరి ఆదాయం టన్ను కిలో మీటరుకు 50 శాతం, ప్రయాణికుల విషయంలో కిలోమీటరుకు 38 శాతం పెరిగింది. బొగ్గు ధర 115 శాతం ఉక్కు, ఇనుము ధర 143 శాతం ఉద్యోగులపై వ్యయం 106 శాతం పెరిగాయి.

ఆర్థిక వ్యవస్థలో మాంద్యం వల్ల ట్రాఫిక్ పెరుగుదల తాత్కాలికంగా స్తంభించిపోయింది. అదే సమయంలో కరువుభత్యం, వార్షిక ఇంక్రిమెంట్లు, డివిడెండ్లు, బొగ్గు, ఉక్కు, ధరల పెరుగుదల భారం అధికమైనది. గత ఏడాదిలోను, ఈ ఏడాదిలోను లోటు రావడానికి ఇదే కారణం అని చెప్పవచ్చు.

పెట్టుబడి వ్యయం మొదటి పంచవర్ష ప్రణాళికలో ఏటా 29 కోట్ల రూపాయలు వుండగా రెండవ ప్రణాళికలో ఏటా 110 కోట్లకు, మూడవ ప్రణాళికలో 229 కోట్ల రూపాయలకు పెరగడం జరిగిందని, 1964—65 లో ఇది 275 కోట్ల రూపాయలని శ్రీ పూనాచా తెలిపారు.

రైల్వే శక్తి విస్తరణలో కొన్ని ప్రత్యేక అంశాలు కలవని ఆయన సూచించారు. కొత్త రైళ్ల నిర్మాణం లేక ప్రస్తుతరైళ్లలో జంట మార్గాల నిర్మాణం పూర్తి కావడానికి రెండునుంచి నాలుగు సంవత్సరాలు పట్టిందని అన్నారు. రవాణా రద్దీ పెరుగుదల తగ్గిన దృష్ట్యా పెట్టుబడి వ్యయాన్ని 1966—67 లో 161 కోట్ల రూపాయలకు, ప్రస్తుత సంవత్సరంలో 150 కోట్ల రూపాయలకు తగ్గించడం జరిగిందని, ఇంకా తగ్గించడం సాధ్యమూ కాదు, వాంఛనీయమూ కాదని ఆయన చెప్పారు. రానున్న సంవత్సరాలలో రవాణా రద్దీ పెంచేందుకు తగిన కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. వినియోగదారులకు అధిక సౌకర్యంకలిగించే విధానాన్ని పురస్కరించుకుని ప్రతి రైల్వే మండలంలోను ఇటీవల హార్మోనైజింగ్, సమన్వయకమిటీల ఏర్పాటు జరిగిందన్నారు. ఇది ఫలప్రదం కాగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరచారు. "కంటైనర్ సర్వీసు బహుళ ప్రచారంలోకి వస్తున్నదని, కాలక్రమేణా భారత రైల్వేల వినియోగదారులు అవసరాలు తీర్చగలన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరచారు. కొన్ని

రాజ్యాంగంలో 17వ భాగం దగ్ధం

కోయంబత్తూరు విద్యార్థుల చర్య

కోయంబత్తూరు, ఫిబ్రవరి 19 :— ప్రభుత్వ వ్యవసాయ కళాశాల, పాలిటెక్నిక్, పి. ఎస్. జి. లా కాలేజి, ఇండస్ట్రియల్ ట్రయినింగ్‌సంస్థ, తమిళకళాశాల (సెరూర్) లకుచెందిన ఐదుగురు విద్యార్థులు తమిళవిద్యార్థుల హిందీ వ్యతిరేకోద్యమ కార్యాచరణ నుండరి నిన్న చేసిన నిర్ణయం ప్రకారం, ఇవాళ చిదంబరంపిళ్ళై పార్కులో భారత రాజ్యాంగంలో 17వ భాగం ప్రతులను దగ్ధం చేశారు.

ఈ ఐదు ప్రతులలో రెండు ఇంగ్లీషులో అచ్చయినవి. మిగతావి వ్రాత ప్రతులు.

(17వ భాగంలో—దేవనాగరి లిపిలో హిందీ భారత యూనియన్ అధికార భాషగా ఉండాలి. అని ఉన్నది.)

ఈ ప్రతులను తగులబెట్టిన తరువాత హిందీ వ్యతిరేక నినాదాలు చేశారు.

ఆ సమయంలో పోలీసులు ఎవరూ అక్కడ లేరు. ఎవరినీ అరెస్ట్ చేయలేదు.

దహన కార్యక్రమానికి ముందు విద్యార్థులు చాలా మంది లారీలలోను, ఇతర వాహనాలలోనూ పార్కుకు చేరుకున్నారు.

సరిగా ముహూర్తం వేళకు ఐదుగురు విద్యార్థులు వేదిక ఎక్కి, విద్యార్థులందరూ క్రమశిక్షణ పాటించాలని కోరారు. దహన కాండ పూర్తి అవగానే, వారిలో ఒక విద్యార్థి అక్కడ చేరిన వారి నుద్దేశించి ప్రసంగిస్తూ ఇవాళటి నుంచి విద్యార్థులు తమ క్లాసులను నిరవధికంగా బహిష్కరిస్తారని, ఇవాళ కార్యాచరణ మండలి సమావేశం అయిన తరువాత భవిష్యత్కార్యక్రమాన్ని ప్రకటిస్తామని చెప్పారు.

ఉదయం చాలా విద్యా సంస్థలలో అల్లర్లు జరిగాయని, వెంటనే విద్యాసంస్థలను మూసి వేశారని పోలీసులు చెప్పారు.

పునః ప్రారంభమైన విద్యార్థుల హిందీ వ్యతిరేకోద్యమంలో ఇవాళ జరిగినది ప్రథమ ఘట్టంగా చెబుతున్నారు.

సూపర్ ఎక్స్‌ప్రెస్ గూడ్సు రైళ్లకు డీసెల్ ఇంజన్లు తగిలించడం జరిగిందని, వాటి ప్రయాణ కాలం తగ్గించడం జరిగిందని ఆయన తెలిపారు. సెంట్రల్‌రైల్వే "ప్రయిట్ టిపి" అనే డీసెల్ ఎక్స్‌ప్రెస్ గూడ్సు రైలు ప్రవేశపెట్టిందని, ఇది వాడి నుంచి ఇటార్సి వరకుగల 7460 కిలో మీటర్లు దూరం 17 గంటలలో ప్రయాణం చేస్తుందని అన్నారు. ఇటార్సి మీదుగా బొంబాయి, కాన్పూర్, అలహాబాద్, వారణాసి మధ్య ప్రయాణకాలం కూడా తగ్గించడం జరిగిందన్నారు.

సిగ్నలింగ్ టెలికమ్యూనికేషన్స్‌ను ఆధునికీకరణం చేయడంవంటి నిర్మాణంలో వున్న పనుల ప్రగతిని గురించి శ్రీ పూనాచా వివరించారు. గత సంవత్సరం ఎగుమతి చేసిన రోలింగ్ నిల్వలు, ఇతర పరికరాల విలువ 75 లక్షల రూపాయలు కాగా, ఈ ఏడాది పది కోట్ల రూపాయలకు మించదని చెప్పారు. రైల్వే వర్క్‌షాప్‌లు ఒక విదేశానికి ఎగుమతి కోసం అయిదు మీటర్‌గేజి లోకోమోటివ్ బాయిలర్లు ఉత్పత్తి చేస్తున్నవని, భవిష్యత్తులో వీటిని ఇంకా అధికంగా ఎగుమతి చేయగలమన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

కార్మికులు, రైల్వే అధికారుల మధ్య సంబంధాలు సుహృద్భావంగా వున్నవని, శాశ్వత సంప్రతింపుల యంత్రాంగం ప్రయోజనకరంగా పని చేస్తున్నదని ఆయన తెలిపారు. సంవత్సరమంతా కర్తవ్యదీక్షతో, విధేయతతో పనిచేసిన రైల్వే సిబ్బందిని ఆయన అభినందించారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో అల్లర్లు, దొంగలు, బందిపోట్లు, ఇతర సంఘ వ్యతిరేక శక్తుల చర్యవల్ల వ్యక్తిగతంగా కూడా తీవ్ర ప్రమాదాలను వారు ఎదుర్కొన్నారని, అయాయకులైనప్పటికీ రైల్వే సిబ్బంది తాము బాధ్యత వహించజాలని అంశాలను వ్యక్తిగతంగా హింసలు గురి అయ్యారని ఆయన అన్నారు.

ఉక్కు కర్మాగార స్థాపన సమస్య అయినా, భాషా వివాదం అయినా, బంద్‌లు అయినా కార్మిక వివాదాలైనా, రేషన్ కొరత అయినా, దొంగ రవాణా చర్యలైనా, ఆఖరుకు పాటశాల విద్యార్థులు బోధనా రుసుం హెచ్చింపు సమస్య అయినా, దేనిపైనైనా జరిగే ఆందోళనలలో దాడులు లక్ష్యంగా రైల్వేలు గురి అవుతుండడం తీవ్ర ఆందోళన కరమైన విషయమని ఆయన అన్నారు. రైల్వే కోచీలపైనే కాక పావురావంటి చోట్ల ఖరీదయిన పరికరాలపై కూడా దాడులు జరుగుతున్నవని దాని ఫలితంగా ఈ ముఖ్యమైన సేవలలో పని దెబ్బతిని పౌర జీవనానికి అంతరాయం కలుగుతుందని అన్నారు. రైల్వే సిబ్బంది కార్యదీక్షవల్లనే ఎంతటి ప్రమాదకర పరిస్థితులలోనైనా రైళ్లను పడిపోయకుండా వారు పూనుకున్నారని ఆయన అన్నారు.

ఈ పరిస్థితిని గమనించి రైల్వే సిబ్బంది, రైల్వే ఆస్తులకుతగిన రక్షణ కల్పించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు తాను విజ్ఞప్తి చేశానని, సభ్యులు తన విజ్ఞప్తితో ఏకీభవించి గంటని తాను ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

టాన్సన్హాట్ విమాన ఆశ్రయం ధ్వంసం

వియత్కాంగ్‌ల మరొక దాడిలో 100 మంది హతం: హనోయ్ ప్రకటన

సైగాన్, ఫిబ్రవరి 19 :

వియత్కాంగ్ గెరిలాలు ప్రయోగించిన ఒక 122 మిల్లీమీటర్ల రాకెట్ నేటి ఉదయం సైగాన్‌లోని టాన్‌సన్‌హాట్ విమానాశ్రయంపై నేరుగా పచ్చిపడగా ఒక అమెరికన్ సైనికుడు హతుడైనాడు. మరొక 20 మంది గాయపడ్డారు.

ఈ రాకెట్ ఆ విమానాశ్రయం పై ప్రకటించింది.

కప్పును దీల్చుకుని లోపలికి ప్రవేశించి అంతటా రప్పలు వెదజల్లిందని, ఆ సమయంలో విధుల్లోనూ లేదు కర్తవ్యంగుంచుకుని స్వదేశానికి బయలుదేరుతున్న సైనికులు విమానం కోసం అక్కడ వేచి వున్నారని అమెరికా సైనిక ప్రతినిధి ఒకరు తెలిపారు.

విమానానికి చాలా నష్టం కలిగినట్లు చెప్పబడుతున్నది.

గురువారాత్రి సైగాన్‌లోని జాతీయ పోలీసు ప్రధాన కేంద్రంముందు సుమారు 30 శత ఘ్నుల గుండ్లు వచ్చిపడ్డాయి. ఈ గుండ్ల వల్ల ప్రధాన కేంద్ర భవనానికి నష్టం కలిగినట్లుగాని, ప్రాణనష్టం సంభవించినట్లుగాని ఏమీ తెలియరాలేదు.

100 మంది హతం

సైగాన్‌లోని టాన్‌సన్‌హాట్ విమానాశ్రయంపై నిన్న వియత్కాంగ్ రెండవసారి జరిపిన దాడి భీకరంగా సుమారుమంది హతులైనారని, వీరిలో అధిక సంఖ్యాకులు అమెరికన్ సైలట్లు, యితర సిబ్బంది అని నేటి ఉదయం ఉత్తర వియత్నాం వార్తా సంస్థ వారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో అల్లర్లు, దొంగలు, బందిపోట్లు, ఇతర సంఘ వ్యతిరేక శక్తుల చర్యవల్ల వ్యక్తిగతంగా కూడా తీవ్ర ప్రమాదాలను వారు ఎదుర్కొన్నారని, అయాయకులైనప్పటికీ రైల్వే సిబ్బంది తాము బాధ్యత వహించజాలని అంశాలను వ్యక్తిగతంగా హింసలు గురి అయ్యారని ఆయన అన్నారు.

ఉక్కు కర్మాగార స్థాపన సమస్య అయినా, భాషా వివాదం అయినా, బంద్‌లు అయినా కార్మిక వివాదాలైనా, రేషన్ కొరత అయినా, దొంగ రవాణా చర్యలైనా, ఆఖరుకు పాటశాల విద్యార్థులు బోధనా రుసుం హెచ్చింపు సమస్య అయినా, దేనిపైనైనా జరిగే ఆందోళనలలో దాడులు లక్ష్యంగా రైల్వేలు గురి అవుతుండడం తీవ్ర ఆందోళన కరమైన విషయమని ఆయన అన్నారు. రైల్వే కోచీలపైనే కాక పావురావంటి చోట్ల ఖరీదయిన పరికరాలపై కూడా దాడులు జరుగుతున్నవని దాని ఫలితంగా ఈ ముఖ్యమైన సేవలలో పని దెబ్బతిని పౌర జీవనానికి అంతరాయం కలుగుతుందని అన్నారు. రైల్వే సిబ్బంది కార్యదీక్షవల్లనే ఎంతటి ప్రమాదకర పరిస్థితులలోనైనా రైళ్లను పడిపోయకుండా వారు పూనుకున్నారని ఆయన అన్నారు.

ఈ పరిస్థితిని గమనించి రైల్వే సిబ్బంది, రైల్వే ఆస్తులకుతగిన రక్షణ కల్పించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు తాను విజ్ఞప్తి చేశానని, సభ్యులు తన విజ్ఞప్తితో ఏకీభవించి గంటని తాను ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

ఆంధ్రా యూనివర్సిటి
టెండరు నోటీసు

నెం. ఎఎ 1/6984/67 తే. 6-2-1968

ఆంధ్రా యూనివర్సిటీ సిల్క్ కాంప్లెక్సు సిరిపురం కాలనీలో వాల్టర్ బవుండ్రీ వెకాడమ్ రోడ్డుకు బిటుమినస్ రోడ్ నిర్మాణ పని నడి సీలు చేసిన టెండర్లు రిజిస్ట్రార్, ఆంధ్రా యూనివర్సిటి, వాల్తేరు వారిచే 5—3—68 రోజు సా. 4 గంటల వరకు కోరబడుతున్నవి.

షెడ్యూల్లు మరియు స్పెసిఫికేషన్లను రెండు రూపాయలు చెల్లించి దరఖాస్తు మీద రిజిస్ట్రార్ వారి నుంచి పొందవచ్చును.

జె. ఎస్. శాస్త్రి
అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఫైనాన్స్,
యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

అమలాపురం మున్సిపాలిటి
టెండరు నోటీసు

ఈ దిగువ సదుపరిచిన వస్తువులు 1968—69వ సం:కు సరఫరా చేయుటకు గాను తే:4—3—1967వ తేదీ గం 4—00లకు వరకు శ్రీ కార్యదర్శి గారిచేగాని వారి అనుమతి పొందినవారిచేగాని సీలువేసినకవరు టెండరు తీసుకొనబడును. ధరపత్రం సామాన్యము, కావలసిన వస్తువుల జాబితా మరియు యితర వివరములు ఆఫీసు పనిచేయువేళలలో తెలుసుకొనగోరడమైనది. సదరు టెండర్లు అదే రోజున గం: 4—30 లకు ఆయా టెండరు దారులుగాని, లేక వారి ఏజెంట్లుగాని అప్పటికి హాజరయిన వారి సమక్షములో తెరువబడును.

వ.నెం.	కావలసిన వస్తువులు
1.	కన్వర్జెన్సీ పళుపుల మేతలు, తదితర దినుసులు.
2.	కన్వర్జెన్సీ సామానులు.
3.	కర్రీ ఆహార నిరోధక పనులకు కావలసిన సామానులు.
4.	ట్రాక్టరు మరియు టెంపోలకు కావలసిన పెట్రోలు మరియు ఇతర లూబ్రికేటింగు ఆయిల్సు.
5.	దోమల నిరోధక లార్వాసైడల్ ఆయిల్సు (I. O. C.)
6.	కొబ్బరినూనె 501 నెం.బారువస్తువులు.
7.	స్టేషనరీ సామానులు.
8.	"Gestetner" రోనియో సామాన్లు
9.	వీధి కిరసనాయిలు దీపముల సామానులు
10.	తెల్లకిరోసిన్ ఆయిలు.
11	ప్రింటింగు పనులు.

అమలాపురం (సం) పి. పోతరాజు,
తి. 15-2-1968 సెక్రటరీ ఇన్‌చార్జి.

చక్కెర వ్యాధి గస్తులకు మంచి వార్త!

అనేకమంది చక్కెరవ్యాధిగ్రస్తుల కోరికపై శ్రీ ఎస్. ఎం. కాద్రి విశాఖపట్టణం (హోటల్ పూర్ణ) లో మకాంచేసియున్నారు. ఈ అపూర్వఅవకాశమును వినియోగించుకొనండి! వీరు వంశపారంపర్య ఇచ్చుచున్న మందుతో అనేకమంది మాకు జీవితమును పొందియున్నారు.

సంప్రదించు వేళలు: ఉ. 9నుండి మ. 1 గం. వరకు సా. 4 నుండి రా. 7 గం. వరకు కొద్ది రోజులు మాత్రమే

హెచ్చరిక: యాకుత్‌పుర, హైదరాబాదు 23

రాజమండ్రి టెన్నిస్ పోటీలు

సింగిల్స్ ఫైనల్స్‌లో టిరియాక్ గెలుపు

జూనియర్స్‌లో వెంకటేష్ విజయం

రాజమండ్రి, ఫిబ్రవరి 19 ఆంధ్రప్రదేశ్ స్టేట్ టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలలో సింగిల్స్ ఫైనల్స్‌లో రుమేనియా ఆటగాడు టిరియాక్ నిన్నటక్కడ శ్యామ్ మిశ్రాను 7—5, 6—4 సెట్లతోవోడించాడు.

మొదటి సెట్‌లో 1—5 స్కోరులో వెనుకబడిన టిరియాక్ తరచు కోపాన్ని ప్రదర్శించడం, ప్రేక్షకుల హర్షధ్వానాలకు నిరసన తెలపడంచేశారు. అయితే ఆ తర్వాత ఆతడు బాగా పుంజుకొని ఆటను గెలిచాడు.

జూనియర్ సింగిల్స్‌లో వెంకటే సురేష్‌ను 6—1, 6—3 స్కోరులోను సబ్‌జూనియర్ సింగిల్స్‌లో సురేష్ ప్రకాస్‌ను 1—6, 7—5, 6—2 స్కోరులోను వోడించి ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకున్నారు.

వెటరన్స్ సింగిల్స్‌లో జె. వీరభద్రరావు గెలిచారు.

పురుషుల డబుల్స్ సెమీఫైనల్స్‌లో ప్రేమ్‌జిత్‌లాల్, జైదీప్ ముఖర్జీలు బలరాం, ద్రోణ్‌లను 0—6, 7—5, 8—6 స్కోరులతోను, టిరియాక్, సస్త్రాసేలువిత్రా, నరేంద్రసింగ్‌లను 6—6, 6—3 స్కోరులోను ఓడించారు.

డ్యాండిన్ క్రికెట్ : భారత్‌కు 3 వికెట్లకు 161 పరుగులు

డ్యాండిన్, ఫిబ్రవరి: 19— ఇక్కడ జరుగుతున్న నేటి టెస్టులో నాల్గవ రోజైన నేడు ఆటముగిసే సమయానికి భారతజట్టు రెండవ ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లు నష్టానికి 161 పరుగులు తీసింది. భారత్ సూజి రెండ్‌పై గెలవాలంటే మిగిలిన ఒకరోజు వ్యవధిలో ఇంకా 39 పరుగులు రావాలి. సూర్తి 44 పరుగులతో అజేయుడ్యాడు. నేడు ఆట ముగిసే వేళకు పటౌడీ

★ హోల్సేల్ ధరలు ★

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు నేడు అందచేసిన తి 17—2—68 నాడు ఉత్పత్తిదారులనుండి కొనుగోలుచేసిన వ్యవసాయ పంటల టోకు ధరలు—క్వింటాలు ధరలు—క్వింటాలుఅనగా 100కిలోగ్రాములు లేదా 220 వ్వర పౌనులు నంచి, ఖరులు, పప్పులు మినహా. (ధరలురూ.లు, పైసలుతో.)

ధాన్యం :	
నంబర్లు	55—00
జి. ఇ. బి. 24	55—00
కివిడి	55—00
సన్న కృష్ణ కాటుకలు	55—00
పన్నాలు	55—00
మొవ్వపన్నాలు	55—00
మొంటర్లోకులు	55—00
అక్కుళ్లు	46—00
మెట్ల బియ్యం :	
నంబర్లు	86—42
జి. ఇ. బి. 24	86—42
కివిడి	86—42
సన్నకృష్ణ కాటుకలు	86—42
పన్నాలు	86—42
మొవ్వపన్నాలు	86—42
మొంటర్లోకులు	86—42
అక్కుళ్లు	72—69
అనపకాయ	
విజయనగరం 1వ రకం	89—75
2వ రకం	84—40
3వ రకం	79—04
అముదాలవలస 1వ రకం	85—66
2వ రకం	78—66
3వ రకం	73—33
[illegible]: ఆస్సాంబాటం	105—82
పేరుతుగ :—కాయలు:	
విజయవాడ	84—78
తెనాలి	90—00
విజయనగరం	89—25
అనంతపురం	92—50
చిత్తూరు	90—00
[illegible]	95—00
అముదాలవలస	100—00
మిరపపట్టం	70—00
పేరుతుగ :—పప్పులు:	
[illegible]	130—00
[illegible]	120—08
[illegible]	118—75
[illegible]	121—00
[illegible]	124—00
విజయనగరం	134—00
[illegible]	103—00
[illegible]	127—50
[illegible]	—
[illegible]	245—00
[illegible]	258—00
[illegible]	250—00
[illegible]	227—50
[illegible]	234—60
[illegible]	250—00
[illegible]	235—00
[illegible]	280—00
[illegible]	250—00
[illegible] : కందులు :	
[illegible]	120—00
గుంటూరు	120—00
విజయనగరం	125—00
[illegible]	—
[illegible]	—
పెసలు :	
విజయవాడ	110—00
గుంటూరు	120—00
విజయనగరం	105—00
అముదాల వస	103—00
పార్వతీపురం	110—00
ఒంగోలు	124—00
పెసలు :	
విజయవాడ	103—00
గుంటూరు	—
విజయనగరం	104—00
అముదాలవలస	103—00
ఒంగోలు	125—00
పార్వతీపురం	100—00
శనగలు :	
విజయవాడ	145—00
గుంటూరు	140—00
విజయనగరం	152—00
తీడిపప్పు :	
పేటపాలెం—అమెరికన్‌రకం	1045—45
ఇండియన్	954—54
బద్దలు	772—72
ముక్కలు	600—90
మోరి :	
బద్దలు	772—72
ముక్కలు	568—18
బెల్లం—1వ రకం :	
అనకాపల్లి	146—00
హిందూపురం	160—00
చిత్తూరు	125—00
తాడేపల్లిగూడెం	156—00
2—వ రకం :	
అనకాపల్లి	123—00
హిందూపురం	145—00
చిత్తూరు	120—00
తాడేపల్లిగూడెం	140—00
3—వ రకం	
అనకాపల్లి	115—15
హిందూపురం	130—00
చిత్తూరు	118—00
తాడేపల్లిగూడెం	129—00
పనుపు—కొమ్ములు	
దుగ్గిరాల	—
కడప	185—00
దుంపలు :	
దుగ్గిరాల	—
కడప	181—00
పచ్చిమిర్చి—లావురకం	
విజయవాడ	15—00
ఏలూరు	—
పచ్చిమిర్చి—సన్నరకం	
విజయవాడ	25—00
ఏలూరు	28—70
చింతపండు:	
హిందూపురం : ఒకటవరకం	120—00
రెండవరకం	100—00
చిత్తూరు	190—00
పొగాకు ఉత్తరాది) విజయవాడ	210—00
నిమ్మకాయలు 1000కి : పెద్దవి	
విజయవాడ	45—00
ఏలూరు	30—00
తెనాలి	25—00
నిమ్మకాయలు—చిన్నవి.	
విజయవాడ	30—00
తెనాలి	18—00
ప్రత్తి :	
ఆదోని (ప్రత్తి) ముంగారి	132—00
పారం	130—00
లక్ష్మి	105—00
ఉల్లిపాయలు:	
తాడేపల్లిగూడెం (బళ్ళారి రకం)	25—00
తాడేపల్లిగూడెం (తిరువూర్‌రకం)	25—00
చిల్లపాయ	13—70
హిందూపురం	—
కడప (బళ్ళారిరకం)	17—86
జొన్నలు:	
అనంతపురం— తెల్లని	54—00
అనంతపురం— పచ్చని	52—00
నెయ్యి :	
ఒంగోలు	800—00
గుంటూరు	850—00
మిర్చి:	
గుంటూరు : 1వ రకం	180—00
2వ రకం	160—00
కడప లావురకం	210—00
కొబ్బరికాయలు (1000 కి :)	
విజయవాడ : కొత్తని	400—00
పాతని	520—00
పాలకొల్లు కొత్తని	400—00
పాతని	530—00

మద్రాసు మార్కెట్ వెండి ధరలు

మద్రాసు, ఫిబ్రవరి 19 :

వెండి కిలోగ్రాం	రు. 530—00
వెండి చిల్లరధర 10 గ్రాములు	రు. 5—35
వెండి లోకల్ సిల్వర్ కిలోగ్రాం	రు. 515.00

బంగారం (14 కారెట్లు)

1 గ్రాము	రు. 10.00

నగలబంగారం (22కారెట్లు)

1 గ్రాము	రు. 16.00

బంగారం (24 కారెట్లు)

10 గ్రాముల	రు. 158 50

వేరుశనగనూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా 100కిలో గ్రాములు రెడి	రు. 247—00

వేరుశనగ కాయలు

80 కిలోగ్రాములు	95.00
"ఫీనట్స్" కోరమండల్	98.00

కొబ్బరినూనె

	రు. 95—50
	రు. 95—00
	రు. 95—00

నువ్వుల నూనె

ఆగ్ మార్క్ 17 కిలో	రు. —

చక్కెర

క్వింటాల్ 1కి	రు.374 నుంచి 375—00

వెరుశనగ పిండి

70 కిలో బస్తా	రు. 38—00

ఆకుదండ

100 కిలో గ్రాములు

తిరువత్తూరు	రు. 295—00
టోకుధర	రు. 270—00

—:o:—

భూమిశిస్తు వసూళ్లు

కిసాన్ సమ్మేళన్ అధ్యక్షుని హెచ్చరిక

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 19:—ఆంధ్ర ప్రదేశ్ కిసాన్ సమ్మేళన్ అధ్యక్షుడు శ్రీ పి. రాజగోపాల నాయుడు భూమిశిస్తు వసూళ్లకు అనుసరిస్తున్న పద్ధతులను విమర్శిస్తూ ఈ దిగువ ప్రకటన చేశారు:

"1967 ఆదనపు భూమిశిస్తుచట్టంలో 7వ సెక్షన్ క్రింద నోటీసులు ఆయా రైతులకు అందజేయలేదని, వారిని భయపెట్టి ఆస్తులు జప్తు చేస్తున్నారని వివిధ జిల్లాల నుంచి మాకు వార్తలు అందుతున్నాయి.

"అసలు నోటీసే చట్ట విరుద్ధం. ఆంధ్ర మం. జాయింట్ పటాల విషయంలో ఆ చట్టంలో ఏ రైతుకు ఎంత భూమి ఉన్నదీ నోటీసులో ఉదహరింపబడిలేదు. ఈ తప్పులను ప్రభుత్వం గుర్తించి, రైతుల కోర్కె ప్రకారం సరిదిద్దుకోవాలి. లేనిపోని తగాదాలు రాకుండా అధికారులు చట్టంలో పేర్కొన్న పద్ధతిని అనుసరించాలి. రైతులను బాధ పెట్టవద్దని, భూమిశిస్తు వసూళ్లలో అనుసరించాల్సిన పద్ధతిని యథాతథంగా అనుసరించాలని, రెవిన్యూమంత్రి ఖచ్చితమైన ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతున్నారు. ఇది చేయకపోతే అధికారులు అవలంబించే చట్ట విరుద్ధమైన పద్ధతిని శాయశక్తులా నిరోధించ గలరని హెచ్చరిస్తున్నాను."

ఉపాధ్యాయుడిండు గలిబుపై మరకలు

పోలీసులవెల్లడి: ఒకకాంగ్రెసు ఎం.ఎల్.సి. భూగర్భ సర్వేశాఖ అధికారి క్రాసు పరీక్ష

లక్నో, ఫిబ్రవరి 18 : జననంఘం అధ్యక్షులు శ్రీ దీనదయాల్ ఉపాధ్యాయ ఏ పరిస్థితులలో మరణించింది దర్యాప్తు జరుపుతున్న పోలీసు అధికారుల బృందం ఒక కాంగ్రెస్ ఎం. ఎల్. సి. ని, భూగర్భ సర్వేశాఖకు చెందిన ఒక అధికారిని నేడు ప్రశ్నించడం ప్రారంభించారు. వీరిద్దరూకూడా శ్రీ ఉపాధ్యాయతో పాటు అదే రైలుబండిలో కొంత దూరం ప్రయాణం చేశారు.

శ్రీ ఉపాధ్యాయకు చెంద ఒక దిండు గలీబు, కళ్ళజోడు కూడా పటుబడినట్లు పోలీసులు చెబుతున్నారు. దిండు గలీబు మీద కొన్ని మరకల కనిపించాయనీ, వాటిని పోలీసులు పరీక్షిస్తున్నారనీ తెలిసింది.

గాజుల వర్తకుని అరెస్టు

శ్రీ ఉపాధ్యాయకు చెందిన పరుపుచుట్టను విక్రయించాడని చెప్పబడుతున్న పాట్నాలోని ఒక గాజుల వర్తకుని అరెస్టు చేసినట్లు మొఘల్ సరాయ్ రైల్వే పోలీసులు నేడు చెప్పారు.

ఆ వర్తకుని అనుచరు లెవరో తెలుసుకునేందుకు పోలీసులు అతనిని ప్రశ్నిస్తున్నారు.

శ్రీ ఉపాధ్యాయతోపాటు పాట్నా వెళే రైలు పెట్టెలో ప్రయాణం చేసిన భూగర్భ సర్వేశాఖ అధికారి శ్రీ ఎం. పి. సింగును ప్రశ్నించే నిమిత్తం పోలీసులు ఆదివారంనాడు ఆయనను మొగల్‌సరాయి తీసుకువచ్చారు.

శ్రీ ఉపాధ్యాయ ప్రయాణం చేసిన రైలు పెట్టెను సిల్డా ఎక్స్‌ప్రెస్ నుంచి విడదీసి, తుఫాన్ ఎక్స్‌ప్రెస్‌కు కలిపిన తరువాత, ఆ పెట్టెలోంచి గుర్తుతెలియని ఇద్దరువ్యక్తులు మొగల్‌సరాయి ప్లాట్‌ఫారం మీద దిగడం తాను చూచానని శ్రీ సింగ్ పోలీసులకు చెప్పినట్లు తెలిసింది.

పోలీసులకు పట్టుబడిన పరుపుచుట్ట శ్రీ ఉపాధ్యాయదేనని జనసంఘం నాయకులు గుర్తించారనీ, అంటే అందులోఉన్న దిండుమాత్రం ఆయనదికాదని వారు తెలియజేశారాని కూడా చెప్పబడుతోంది.

భారత్, పాకిస్తాన్ ప్రాజెక్టులు

భోగట్టా విషయమై చర్చలకు ఏప్రిల్‌లో సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 : ఇదివరకే కొంతభోగట్టాను పరస్పరం మారిడిచేసుకున్న ప్రాజెక్టుల విషయంలో భోగట్టాను, వ్యాఖ్యలను అందజేసుకోడానికి ఉభయదేశాల సాంకేతికనిపుణులు మరోసారి సమావేశం కావాలని పాకిస్తాన్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను భారతప్రభుత్వం అంగీకరించింది,

పాకిస్తానీ ప్రతినిధివర్గం ఏప్రిల్ ఆఖరి వారంలో వస్తే సంతోషించగలమని భారత్ తెలియజేసింది.

ఫరాక్కా ప్రాజెక్టు ప్రాంతాన్ని పాకిస్తాన్ నిపుణులు సందర్శించే విషయంలో, అలాంటి పర్యటనకు తాము ఏర్పాట్లు చేయగలమని, ఈ పర్యటన తేదీని, ఇతరకార్యక్రమాన్ని ఏప్రిల్‌లో జరిగే సమావేశంలో నిర్ణయించవచ్చునని భారత్ తెలిపింది.

ఉన్ని కార్మికులకు కనీసవేతనాలు

ఆంధ్రప్రభుత్వంచే నిర్ణయం

హైదరాబాదు, ఫిబ్రవరి 19 : రాష్ట్రంలో ఉన్న తివాచీలు, శాలువలు తయారు చేసే సంస్థల్లో పని చేసే ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలు నిర్ణయించింది. ఈ వేతనాలు వెంటనే అమలులోకి వస్తాయి.

కార్మికులకు ఉత్పత్తిని బట్టి జీతాలు యివ్వబడతాయి. ఉన్నిలో నుంచి తుక్కు తీసివేసే యంత్రాన్ని నడిపే మేస్త్రీకి నెలకు కనీసం 105 రూపాయిల వేతనం, కార్మికులకు 75 రూపాయిలు, మామూలు కార్మికులకు రోజుకు 2 రూపాయిలు వేతనం నిర్ణయించబడినాయి. (యు. ఎస్. ఐ)

మంత్రి శ్రీ నారాయణరెడ్డి

హైదరాబాదు, ఫిబ్రవరి 19:—ప్రణాళికల మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి ఈ నెల 20వ తేదీకి ఏర్పాటు చేసుకున్న వరంగల్లు పర్యటనను రద్దు చేసుకున్నారు.

ఆకాశవాణి వార్తలు

దేశంలో 5 కోట్ల నుంది వింటున్నట్లు వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: ఆకాశవాణి వార్తలను దేశంలో 5 కోట్లమందిదాక వింటున్నారు. అనగా దేశం మొత్తం జనాభాలో ప్రతి పది మందిలోను ఒకరు ఆకాశవాణి ప్రసారం చేస్తున్న వార్తలు వింటున్నారని లెక్క.

ఆకాశవాణి న్యూస్ సర్వీసెస్ డివిజన్ వారు "వార్తలు" (హియర్ ఈస్ ది న్యూస్) అనే శీర్షికతో వెలువరించిన చిన్న పుస్తకంలో యీ వివరాలు పేర్కొనబడినై.

ఆకాశవాణి రోజుకు, 19 భారతీయ భాషల్లోను, 17 విదేశీ భాషల్లోను మొత్తం 177 వార్తా ప్రసారాలను చేస్తుంది. ఇందులో 100 వార్తాప్రసారాలు ఢిల్లీ కేంద్రంనుంచి జరుగుతవి.

ఈ 23న దేవాదాయ కమీషనర్ శ్రీశైలంపయనం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 19: దేవాదాయ శాఖ కమీషనర్ శ్రీ కొండపల్లి వాసుదేవరావు శివరాత్రి మహోత్సవాల సందర్భంలో ఫిబ్రవరి 23న బయలుదేరి శ్రీశైలం వెడుతున్నారు.

29 వరకు వారం రోజులపాటు అక్కడ వుండి శ్రీశైల జీర్ణోద్ధరణ పథకాల ప్రగతిని గూర్చి పరిశీలన చేస్తారు.

మార్చి 4వ తేదీన ఆయన తిరుపతి వెడతారు. అక్కడ వేద శాస్త్ర, ఆగమ విద్యార్థులకు ప్రోత్సాహం యివ్వడానికి పాటిలు జరుగు తాయని, మొదటి తరగతిలో నెగ్గిన వారికి 3 వందల రూపాయలు, రెండవ శ్రేణివారికికి 2 వందల రూపాయలు చొప్పున యివ్వడం జరుగు తుందనీ ఆయన చెప్పారు.

మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి

హైదరాబాదు, ఫిబ్రవరి 19:— మంత్రి శ్రీ విజయ భాస్కరరెడ్డి ఈ నెల 20వ తేదీన కర్నూలు వెళ్లి 21వ తేదీకి రాజధానికి తిరిగి వస్తారు.

మంత్రి శ్రీ తిమ్మారెడ్డి

వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి ఈ నెల 25న విజయవాడ వెడతారు. మరునాడు అమలాపురంలో కొబ్బరి ఉత్పత్తి దారుల సభలో పాల్గొని 27వ తేదీకి రాజధానికి తిరిగి వస్తారు.

మంత్రి శ్రీ సత్యనారాయణరావు

హైదరాబాదు, ఫిబ్రవరి 19:— మద్య నిషేధ శాఖా మంత్రి శ్రీ వి. సత్యనారాయణ రావు ఈ నెల 22వతేదీన విమానంలోమద్రాసు మీదుగా తిరుపతి వెళ్లి మరునాటికి మద్రాసు చేరతారు.

వివాహము

హైదరాబాద్, ఫిబ్రవరి 19: ముఖ్య మంత్రి ప్రయివేటు కార్యదర్శి శ్రీ పి. అంజయ్య కుమార్తె చి:సా:లతకు, స్థానిక అడ్వకేటు శ్రీ ఎం. లక్ష్మయ్య కుమారుడు చి: జయపాల్‌కు ఎర్రమంజిల్‌లో వివాహం జరిగింది. ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. జగన్మోహనరెడ్డి, న్యాయమూర్తి శ్రీ కునురయ్య, శ్రీమతి రాఘవమ్మ బ్రహ్మానందరెడ్డి శ్రీమతి సరసరాజా ప్రభృతులు వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

విజయవాడ పాల ప్రాజెక్టు ఉత్పత్తి ఈ ఏడు ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 19:—విజయవాడ పాల ఫ్యాక్టరీ ఈ ఏడాది ఆఖరుకు ఉత్పత్తి ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నది. ఇలాంటి అతి పెద్ద ఫ్యాక్టరీలలో ఒకటైన ఈ ఫ్యాక్టరీ ఆరంభంతో రోజుకు 1.25 లక్షల లీటర్ల పాలు ప్రాసెస్ చేయ గలుగుతుంది. కాలక్రమాన రోజుకు 2.5 లక్షల లీటర్ల పాలు ప్రాసెస్ చేయడానికి కావలసిన సౌకర్యాలు ఈ ఫ్యాక్టరీలో ఉన్నాయి. ఈ ఫ్యాక్టరీలలో పాలు, నెయ్యి, మొదలైనవి 6.9 కోట్ల రూపాయిల విలువైనవి తయారవుతాయి.

ఆంధ్రలో 38.29 లక్షల పాడి పశువులు, 14.38 లక్షల పెయ్య దూడలు ఉన్నాయి. 32.18 లక్షల గేదెలుండగా వాటి పెయ్య దూడలు 12.38 లక్షలున్నాయి.

ఆంధ్రప్రదేశ్ సమ సంపద విలువ220 కోట్ల రూపాయిలు ఉంటుందని అంచనా వేయబడింది. ఇందులో 70 శాతం పాడి పశువులకు సంబంధించింది.

సాలీనా దేశంమొత్తం మీద తయారయ్యే పాలలో ఆంధ్రప్రదేశ్ వాటా 19 లక్షల టన్నులు ఉంటుందని, అనగా యిది మొత్తంలో 9 శాతమని అధికార ప్రతినిధి ఒకరు ఇక్కడ చెప్పారు.

రాజధాని నగరంలో ప్రతి రోజు సుమారు 110 పాల బూత్‌లలో లీటర్ 1.20 పైసల చొప్పున సీసాలలో పాలు అమ్మబడుతున్నాయి. దక్షిణ భారతంలోని యితర ప్రాంతాలతో పోల్చిచూస్తే ఈ ధర చాలా తక్కువే. ఈ పాల గిరాకీ పెరుగుతున్నందున, సరఫరాపెంచడానికి, ధరను తక్కువ ఆదాయంగల కుటుంబాలకు అందుబాటులో ఉంచేందుకు వెన్నతీసిన పాలు అమ్మాలని కూడా ప్రతిపాదించబడింది.

రాష్ట్ర సైన్స్ ప్రదర్శన ముగింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 19: మూడు రోజుల పాటు యిక్కడ జరిగిన రాష్ట్ర విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనను 20 వేల మంది విద్యార్థులు సందర్శించారు. ఈ ప్రదర్శన నిన్న ముగిసింది.

ఈ ప్రదర్శనలో ప్రదర్శించబడిన 2వందలపై చిలుకు వస్తువులలో అత్యధికభాగం విద్యార్థులు స్వంత ప్రయోగాలు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టర్ డి. ఎస్. రెడ్డి విద్యార్థులకు బహుమతుల నందజేస్తూ, విద్యార్థులకు యిలాంటి ప్రదర్శనలో సత్కాంక్షేపాలుగా ఉపయోగ పడతాయని పేర్కొన్నారు.

గంటూరు జిల్లాక., బోలారం స్కూళ్ళకు అత్యధిక బహుమతులు లభించాయి.

రాష్ట్ర విద్యా డైరెక్టరేట్, అవేరికా శాంతిదళం సంయుక్తంగా ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు. (యు. ఎస్.ఐ.)

శ్రీకాకుళంలో ఉపాధ్యాయుల సత్యాగ్రహం విరమణ

శ్రీకాకుళం, ఫిబ్రవరి 19:— జిల్లా కలెక్టర్ శ్రీ బి. ఆర్. కె. శాస్త్రి, శాసన మండలి సభ్యుడు శ్రీ ఎస్. టి. పి. వి. కూర్మాచార్యులు నిన్న ఇక్కడ కలెక్టర్ కార్యాలయం ముందున్న ఉపాధ్యాయుల సత్యాగ్రహం శిబిరం వార్డుకు వచ్చి, జిల్లాలోని సమితులలోని ఉపాధ్యాయులందరికీ జనవరి నెలాఖరు వరకు రావలసిన బకాయిలను ప్రభుత్వం మంజూరు చేసిందని ప్రాథమికోపాధ్యాయుల సంఘాధ్యక్షుడు శ్రీ జి. నరసింహానికి తెలియ జేశారు.

సత్యాగ్రహాన్ని విరమించ వలసిందిగాకూడా వారు కోరారు. దానిపై ఉపాధ్యాయులు సత్యాగ్రహాన్ని విరమించారు. (స్వ. వి)

—:o:—

నెల్లూరులో విద్యాసంస్థలు

19 నుంచి పునఃప్రారంభం

నెల్లూరు, ఫిబ్రవరి 19:—విద్యార్థుల హిందీ వ్యతిరేక ఆందోళన గురించి, దానివల్ల నష్టమయిన విద్యా బోధనా కాలాన్ని గురించి చర్చించేందుకు జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్.ఆర్. శంకరన్ మొన్న 16వ తేదీన పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. విజయ రామారావు, నెల్లూరు పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ అనెం వెంకటరెడ్డి, వి. ఆర్. కళాశాల, స్త్రీల కళాశాల, ఐ. టి. ఐ. పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు, కొందరు విద్యార్థులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

జిల్లా కలెక్టర్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

అన్ని పాఠశాలలను 19 నుంచి, కళాశాలలను 20 నుంచి ప్రారంభించాలని సమావేశంలో నిర్ణయించారు. పాఠశాలలకు వెళ్లగోరే విద్యార్థులకు పోలీసు రక్షణ ఉంటుంది. విద్యార్థులను ఆటకాయించే వారిపై చర్యలను తీసుకొంటారు. (స్వ. వి)

మద్రాసు జంతు ప్రదర్శన శాల

వెస్ట్రా స్పెడియం వెనుక,

అనేక భయంకరమైన

అడవి మృగాలను చూచేందుకు

మీరు కుటుంబముతో ఈ రోజే విజయంచేయండి.

వేళలు :— ఉ. 8—30 నుండి సా. 5—30 గంటల వరకు

ముఖ్యగమనిక : ఉ. 9 నుండి 11గం.వరకు జంతువులు ఆహారం భుజించువేళ

శ్రీ ఎమ్. సి. మాణిక్కం చెట్టియార్,

కౌలుదారు, జంతు ప్రదర్శనశాల.

ఇప్పుడు సన్నార్ మీరు తేలికగా కొనగలిగేట్లు పాకెట్‌సైజు ట్రాన్సిస్టర్ మీకు అమ్మబడుతున్నది. రేడియో ఇంకా మరి నాలుగు మార్పులుకూడా గలవు. వాటిలో నుండి మీరు ఎన్నుకోవచ్చును. సన్నార్ వర్తకునివద్దకువెళ్లి, తక్కువధరలోమన్నా అద్భుతంగా పనిచేసే యీ ఉత్తమ తరగతి ట్రాన్సిస్టర్లను ఒకమారు మాడండి.

అనుమతి పొందియున్న వర్తకులు :

మద్రాసు — గ్రీన్ రేడియో కంపెనీ, పర్సెంట్ రోడ్ ; హైదరాబాద్ — కాపిదాస్ రేడియో, బ్యాంక్ వీధి ; విమల్స్ రేడియోస్, అబిడ్ రోడ్ ; సికిందరాబాద్— కర్నాటిక్ మ్యూజిక్ హౌస్, ఆర్. పి. రోడ్ ; గుంటూరు — దాస్ & కంపెనీ, గాంధీ పార్కు రోడ్ ; రాజమండ్రి— సర్వాయి ఏజెన్సీస్ ; మారుటేరు — వాణి రేడియోస్ ; పాలకొల్లు— వెంకటేశ్వర సేల్స్ ఎంపోరియం ; అనంతపూరు — రచాట్ రేడియో హౌస్ ; నిర్మల్ — శ్రీనివాస రేడియో హౌస్, సోమవారపేట ; విజయవాడ — అన్నపూర్ణ ట్రేడ్ కంబైన్స్, దుర్గయ్య వీధి.

ఉత్పత్తిదారులు :

Business Promotion Bureau,

157-D, Kamla Nagar, DELHI - 7.



కిర్లోస్కర్ యదార్థమైన ఎడి భాగములనే కొరుటకు ఇంకా మూడు మంచి కారణములు

కిర్లోస్కర్ యదార్థమైన ఎడి భాగములు ఎల్లప్పుడు ఏ మార్పులు అక్కర్లేకుండా పడతాయి. ఎందుకంటే, అవి నిపుణుడైన ఈ వ్యక్తి చేతనే ఆ మెషీన్‌ల మీదనే ఆసలు ఎంజిన్ ఉపకరణములకు వుండే ఆ ఉన్నత ప్రమాణములకే అణుగుణంగా వుండే టట్లు తయారు చెయ్యబడతాయి.

కిర్లోస్కర్ యదార్థమైన ఎడిభాగములు ఆధారనీయంగా పనిచేయుటకు, తప్పులు లేని ఉత్పాదనకు గ్యారంటీ ఇవ్వబడతాయి.

కిర్లోస్కర్ యదార్థమైన ఎడి భాగములు, భారత దేశమంతటా, వాడకపు స్థలమునకు అతి సమీపంలో అనేక ఆమోదింపబడిన డిస్ట్రిబ్యూటర్లు మరియు డీలర్‌ల నుండి సులభంగా లభిస్తాయి.

మీ కిర్లోస్కర్ ఎంజిన్‌లకు తప్పకుండా కిర్లోస్కర్ యదార్థమైన ఎడిభాగములను కొని పనిచేయించుకొనే ఖర్చులను తగ్గించుకోండి.

కిర్లోస్కర్ ఆయిల్ ఎంజిన్స్ లి.,

రిజిస్టర్డ్ ఆఫీసు: ఎల్ఫిన్‌స్టన్ రోడ్, కర్కీ, పూనా 3 (ఇండియా)

NO. 0787 TEL

ఇతర వివరములకు మీ సమీపమునందని మా అనుమతి పొందిన డీలరును సంప్రదించండి లేక వ్రాయండి.

డిస్ట్రిబ్యూటర్లు :— (1) గుంటి & కం. ప్రైవేట్ లిమిటెడ్, 128 మహాత్మాగాంధి రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్—2.

డీలర్లు :— (1) తెలంగాణా ట్రేడర్సు, జె.ప్రకాశ్‌నారాయణ రోడ్, వరంగల్ — స్టేషన్ రోడ్, ఖమ్మం — గాంధి రోడ్, కరీంనగర్ (2) నాగార్జున ట్రేడర్సు, సుభాస్ రోడ్ బస్‌స్టాండు సమీపం, నల్గొండ (3) ది హైదరాబాద్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్, 2—2—122 న్యూబస్‌స్టాండ్‌రోడ్, మహబూబ్‌నగర్ 128మహాత్మాగాంధిరోడ్, సికింద్రాబాద్, (4) మె. కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్(5) నిజామాబాద్ ఇండస్ట్రియల్ సిలిండర్స్,7—4—394 దేవిరోడ్, నిజామాబాద్.(6) సాగర్ ఏజన్సీస్ నిర్మల్ అదిలాబాద్ జిల్లా).

డిస్ట్రిబ్యూటర్లు :— (1) కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, 338/2&3, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్—3.

డీలర్లు :— (1) శ్రీ కునును హరనాథ్ ఇంజనీరింగ్ కం. దాబాగార్డెన్స్, విజయనగరం—1, బ్రాంచి : శ్రీకాకుళం—మెయిన్‌రోడ్, రాజమండ్రి— వోల్డు మునిసిపల్ ఆఫీస్ రోడ్ విజయవాడ—1, మునిసిపల్ బిల్డింగ్స్ కర్నూలు, (2) శ్రీ దర్శాలేయ ఇంజనీరింగ్ కం., మెయిన్‌రోడ్, కాకినాడ —1 (3) సీరభద్రా బరన్ పౌండ్రీ, బసివిరెడ్డిపేట నిడదవోలు (పశ్చిమగోదావరిజిల్లా), (4) శివ ఇంజనీరింగ్ కం, స్టేషన్ రోడ్, గుంటూరు—1 బ్రాంచి:—నరసరావుపేట, గుంటూరు జిల్లా 5) శ్రీ & కంపెనీ రైల్వేస్టేషన్ రోడ్, తాడిపత్రి (అనంతపూరు జిల్లా)(11, సుభాష్‌రోడ్, అనంతపూరు, 6 శ్రీ ఆంధ్రప్రదేశ్ కం, దుర్గ భవన్, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్—3 (7)ఆర్వీ & కంపెనీ H O. కస్తూరి రంగి అయ్యంగార్ రోడ్, మద్రాసు—18 బ్రాంచి:—221/18 తాన్నుచెట్టి వీధి, మిట్టూరు, చిత్తూరు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press Gandhi Nagar Vijayawada-3. Editor S. Sambhu Prasad. Phone: Vijayawada 5667, 5226.